సంపుటం 18 సంచిక 94 రిజిస్టరు నెం. ఎ 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

10—4—1960 హైద్రాబాద్ ఆదివారం సంపాదకుడు. ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 6 పేజీలు 10 నయాపైసలు

101244

తండ్రిని చంపిన కుమాళ్ళు

హైద్రాబాద్, ఏప్రిల్ 9: తమ భార్యలతో అక్రమ సంబంధంకలిగి ఉన్నాడని తండ్రిని అనుమానించిన [illegible] తండ్రిని హత్య చేసి ఒక తాటి తోపులో [illegible] తాలూకా మందుడి గ్రామానుండి [illegible] అనే వ్యక్తికి అతని ఇరువురు కుమారులకు [illegible] కోళ్ళతో అక్రమసంబంధం ఉందనీ ఆతడు అందుకు నిరాకరిస్తున్నట్లు కొడుకులు అనుమానించారు. దాని మీదట ఇద్దరు కొడుకులూ కలిసి ఫిబ్రవరి 26న తండ్రినిచంపి తాటి తోపులో పారేశారు. శవాన్ని దనుగా నేప్పటికి కాకులూ గద్దలూ దాన్ని [illegible] వనకు [illegible] తాయి.

పెట్రోలునుండి కోళ్ళకు ఆహారం

మాస్కో, ఏప్రిల్ 9: పెట్రోలును శుద్ధిచేసేటప్పుడు అనేకవస్తువులు బెంజైన్, కిరోసీన్, నాఫ్తా, ఆల్కహాల్, రబ్బరు, కృత్రిమ దారం, మందులు, ప్లాస్టిక్‌లు మొదలైనవి- వుత్పత్తి అవుతాయి. వీటికితోడు ఒక కొత్తవస్తువును కూడా తయారు చేశారు. అజర్ బైజాన్‌లోని బాకూ నూనెశుద్ధి కర్మాగారాలలో మిగిలిన తుక్కునుండి తయారు చేయబడిన యీ పదార్థం కోళ్ళకు ఆహారంలో కలిపిపెడితే మంచిబలం వస్తుంది. బాకూ కోళ్ళపెంపకం క్షేత్రంలో ఈఆహారంతిన్న కోళ్ళబరువుమామూలు ఆహారం తిన్న కోళ్ళ కంటె 10 నుండి 25 శాతం పెరిగింది. ఈ ఆహారం తిన్న కోడిపెట్టలకు గుడ్లు పెట్టే శక్తి 20 శాతం పెరిగింది. (-టాస్)

దక్షిణాఫ్రికా ప్రధానిపై హత్యా ప్రయత్నం

రివాల్వర్‌తో రెండుసార్లు కాల్పు

జోహాన్స్‌బర్గు, ఏప్రిల్ 9

దక్షిణాఫ్రికా ప్రధాని హెండ్రిక్ వర్‌వోర్డును చంపడానికి ప్రయత్నము జరిగినది. డా॥ వర్వోర్డు పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని,ఆస్పత్రిలోచేర్చబడినారని తెలుస్తున్నది.

మిల్నర్ పార్కులో యేర్పాటు చేయబడిన ప్రదర్శనకు ప్రారంభోత్సవము చేయడానికై డా॥ వర్వోర్డు వచ్చారు. ఈతనిపై ఒకవ్యక్తి కాల్పులు జరుపగా దవడపై గాయాలుతగిలినవి. దక్షిణాఫ్రికాలో మార్చి 30 వ తేదీన అత్యవసరస్థితి ప్రకటింపబడింది. ఈ ప్రదర్శనను తిలకిస్తూ ఉండగా ఈతని మొహానికి గురి చూచి రెండుమార్లు రివాల్వర్‌తో కాల్చాడు. కాల్పులు జరిపిన వ్యక్తి అరెస్టు చేయబడినాడు. ఈదుర్వార్తను తిలకించినవారు ప్రధాని శిరస్సునుండి రక్తం ప్రవహిస్తుండగా తాము చూచారని చెప్పారు. చెత్తురు ప్రవాహాన్ని ఆపుటకు చేయి అడ్డము పెట్టుకొన్నాడట. తన ప్రాణంభోవ న్యాసాన్ని ముగించి కుర్చీపైకూర్చున్న తరువాత గురి చూచి కాల్చబడినది. కాల్పులుజరిపినవ్యక్తి శ్వేతజాతీయుడే ఈకాల్పుల తరువాత ప్రక్కనున్న వారు అవ్యక్తిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈసమయంలోవర్వోర్డు భార్యఆతనిప్రక్క నేగలదు. కాలిషాట్ తోటా ప్రధాని కుడి ముక్క నుండి ఎడమచెంపలోనికి వెళ్ళినది. రెండవది ఆతని అంగరక్షకుని కంటికి తగిలినది. అంగరక్షకుని స్థితి ఆందోళనకరంగానే ఉన్నదట. దక్షిణాఫ్రికా బ్రాడ్‌కాస్టింగు కార్పొరేషన్ మాత్రం ప్రధాని పరిస్థితి ఆందోళనకరంగాలేదని ప్రకటించింది.

— —

పోచ పాడు సర్కిల్ పేరును గోదావరిలోయ సర్కిల్‌గా మార్చటం జరిగింది. ఈపేరు మార్పు వెంటనే అమలులోకి వస్తుంది. ఇకనుంచి దీని చిరునామా-సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. గోదావరిలోయ సర్కిల్, కడప-ఎ-కమర్ నెం.3-2-19 ఆజాంజాహి రోడ్డు, చిగూడ, హైదరాబాదు-దక్కన్.

దక్షిణాఫ్రికా జాత్యహంకార విధాన నిరసన

కామన్స్ సభలో ప్రయివేటు సభ్యుని తీర్మానం ఆమోదం

లండన్, ఏప్రిల్ 9

దక్షిణాఫ్రికా ప్రభుత్వ జాత్యహంకార విధానాన్ని నిరసిస్తూ నిన్న కామన్స్ సభలో ఒక ప్రయివేటు సభ్యుడు తెచ్చిన తీర్మానం ఓటింగ్ లేకుండా ఆమోదింపబడింది. దక్షిణాఫ్రికాలోని ఐరోపీయులు జాత్యహంకార విధానపు మూఢత్వాన్ని గురించి ఆఫ్రికన్ నాయకులతో సంప్రదించడానికి సిద్ధపడవలసిందిగా యీ తీర్మానములో కోరబడింది. చేతులు కాలకముందే ఆకులుపట్టుకోవాలన్న సామెతకు అనుగుణంగా సత్వరమే పరిస్థితి తీవ్రతను గమనించి ఒప్పందాలకు శాంతలపిందిగా కూడా తీర్మానంలో అభ్యర్థించ బడింది.

110 అతులమంది ప్రజల్ని అణచడానికి యిదేవద్దతి అవలంబిస్తేమాత్రం విస్తృతవిధ్వంస కాండను చేజేతులా ఆహ్వానించినట్లే కాగలదని హెచ్చరించబడింది.

సూరత్‌లోని ఆర్టుసిల్కు పరిశ్రమ

సూరత్, ఏప్రిల్ 9

సూరత్‌లోని ఆర్టుసిల్కు పరిశ్రమ అభివృద్ధికి రు. 4కోట్ల ఖర్చుతో కూడు కొన్న పథకము అమలు పరచబడాలని జాతీయ పరిశ్రమల అభివృద్ధి కౌన్సిల్ వర్కింగ్‌గ్రూప్‌కు ఒక మెమోరాండము సమర్పించబడినది.

ఈ పథకము బదుండ్లలో రథలవాళ్ళిగా అమలు పరచబడాలని అందు సూచింపబడినది.

చెరకుధర పెంచేదిలేదు

లోకసభలో డిప్యూటీ ఆహార మంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

చెరకు ధరను పెంచాలనీ లేదా కనీసం టారిఫ్ కమీషన్‌కో నిపుణుల సంఘానికో నివేదించాలనీ నేడు లోకసభలో శ్రీ డి.సి. శర్మ కావించిన సూచనను డిప్యూటీ ఆహారమంత్రి ఎ.ఎం. థామస్ త్రోసిపుచ్చారు. ఉత్పత్తిఖర్చు, కొనుగోలుధర్లు దృష్ట్యా అన్నివిధాలా ఆలోచించి చెరకుధర నిర్ణయించబడింది. [illegible] అవసరంలేదని థామస్ అన్నారు.

యు.పి. ముఖ్యమంత్రి మాత్రం మణుగుకు రెండణాల ధర పెంచాలని సూచించారట.

శ్రీ మహావీర్ త్యాగి అనుబంధ ప్రశ్నకు జోక్యం కలిగించుకొని ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి జవాబిస్తూ చెరకు వ్యవసాయపంటఅనీ వ్యవసాయ పంటలేవీకూడా టారిఫ్ కమీషనుకుగాని మరేకమిటీకిగాని పరిశీలనకు నివేదించ బడవనీ ప్రస్తుతధరలు ఉత్పత్తిదారుకు చాల లాభసాటిగా ఉన్నాయనీ పైగా చాలాఫ్యాక్టరీలవారు నిర్ణీతమైనకనిసధరకన్న ఎక్కువే చెల్లిస్తున్నారనీ వివరించారు.

దీనిపై అనుబంధ ప్రశ్నలు అడగమై ప్రశ్నోత్తరాలసమయం దాటి పోయింది. దానిమీదట స్వీకరు ఒక ప్రకటనచేస్తూ చెరకుధర సమస్యపై అరు వెలల కొకపారి తాను చర్చకు అవకాశంకల్పిస్తామన్నారు. ప్రతిరోజూ ప్రతివారం చర్చించేవీలులేదు, ఎప్పుడూ [illegible]

భారత ఉత్తర సరిహద్దు రక్షణ

ఎక్కువ కట్టుదిట్టాలు చేయబడాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

భారత భూభాగాలలోనికి చైనా చొచ్చుకొని రావడము దృష్ట్యా మనసరిహద్దుల రక్షణ ఏర్పాట్లను మరింతగా బలపరచాలని నేడు లోకసభలో రక్షణమంత్రాంగ డిమాండ్లపై చర్చ సందర్భముగా సభ్యులు కోరారు.

"చైనావిషయమైభారతదేశంసదా జాగ్రత్తగా ఉండాలి. చైనా సైన్యం సుశిక్షితమైనది, దాని అంతిమలక్ష్యం ఆసియానుండి సామ్రాజ్యవాదును, వారి అనుయాయులను నిర్మూలించడము. ప్రస్తుతానికి భారత దేశాన్ని చైనా మిత్రదేశంగా వర్ణిస్తూ పంచశీలకు కట్టుబడి ఉంటున్నట్టు నటిస్తున్నారేపు భారతదేశాన్ని సామ్రాజ్యవాద దేశంగాను లేక సామ్రాజ్యవాదుల అనుయాయిగాను అది పేర్కొన్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు"అని రక్షణ శాఖ డిమాండ్లచర్చ సందర్భంగా శ్రీ ఎస్.జి. గోరె (పి ఎస్.పి) అన్నారు.

లడక్ నుండి నేఫావరకుగల మన దేశ ఉత్తర సరిహద్దులో కనీసం వందగస్తీ కేంద్రాల ఏర్పరచాలని డా॥ రామ్ సుభాగ్ సింగ్ (కాం) అన్నారు. ఎవరెస్టు శిఖరం నేపాల్ దని ఈవిషయమై మనం నేపాల్ సుబలపరచాలని భారత రక్షణ మంత్రాంగం సమర్థంగాఉన్నదనీ, లడక్ ప్రాంతంలో చైనీస్ సైన్య కేంద్రీకరణ గూర్చి మనం ముందుగా సమాచారాన్ని తెప్పించుకోలేకపోయినామని అన్నారు.

కాశ్మీర్‌పై నాసర్ మధ్యవర్తిత్వానికి ఆహ్వానం

అయితే ఇండియాఅంగీకరిస్తుందా అని అయూబ్‌ఖాన్ సందేహం

కరాచి, ఏప్రిల్ 9

ఇండియా-పాకిస్తాన్‌ల మధ్యగల కాశ్మీర్ వివాదంలో ఐక్య అరబ్‌రిపబ్లిక్ ప్రెసిడెంటునాసర్ మధ్యవర్తిత్వాన్నివహించదలిస్తే తాముఅంగీకరించగలమని పాక్ అధ్యక్షులు ఫీల్డు మార్షల్ అయూబ్‌ఖాన్ అన్నారు.

"మేము ఎవరి మధ్యవర్తిత్వాన్ని అయినా అంగీకరిస్తాము కాని భారత దేశం అంగీకరిస్తుందా?" అనే దేప్రశ్న అని సూచించారు.

ప్రెసిడెంట్ నాసర్‌తో కాశ్మీర్ సమస్యపై చర్చిస్తారా? అని ఒక పత్రికా ప్రతినిధి అడుగగా తప్పకుండాఅని జవాబిచ్చారు.

టిబెట్ స్వాతంత్ర్య సాధన సమస్య

క్రొత్త దృక్కోణంలో పరిశీలించాల్సిన ఆవశ్యకతపై శ్రీ జయప్రకాశ్ నారాయణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

టిబెటు సమస్య చైనా అంతరంగిక వ్యవహారమని వదలివేయడం రాజకీయంగాను నైతికంగాను తప్పనిటిబెటు స్వాతంత్ర్య సమస్యనుగూర్చి ఆలోచింపవలసిన అవసరంకలదని శ్రీ జయప్రకాశ్ నారాయణ ఉద్ఘాటించారు.

వలస తత్వానికి వ్యతిరేకంగా టిబెటుపై మూడురోజులపాటుజరుగు ఆఫ్రికా ఆసియా సదస్సుకు జయప్రకాశ్ నారాయణ నేడుఅధ్యక్షునిగా ఎన్నుకోబడినారు.

ఈ సదస్సు మూడు ఉపసంఘాల ఏర్పరచినది, అవి ఇవి:-

1 టిబెటు సమస్యను మానవతాదృష్టితో పరిశీలించేది 2 ఈ సమస్యను రాజకీయపరంగా చర్చించేది 3ఆసియా ఆఫ్రికాలందు వలసతత్వ వ్యతిరేకంగా పరిశీలించేది.

కెనన ఆల్జీరియా లేక కంగోలవలె టిబెటుస్వాతంత్ర్యసమస్యగూడ అంతర్జాతీయ మైనదని టిబెటు స్వతంత్ర దేశమని దానిస్వాతంత్ర్యాన్ని చైనా కాజేసినదని వలసినన్ని చారిత్రకాధారాలున్నాయని తమ అధ్యక్షప్రసంగంలో జయప్రకాశ్ పేర్కొన్నారు.

చైనీస్ కమ్యూనిస్టులుమార్క్సిస్టులు లెనినిస్టులుకాదనిచైనీస్ సామ్రాజ్యవాదులుగా తయారయినారని అన్నారు.

చైనావట్ల తమకు ఎట్టి ద్వేషభావం లేదని అది అనుసరిస్తున్న తప్పుడు త్రోవను సవరించి టిబెటుకు స్వేచ్ఛను ఇప్పించడంవల్ల చైనాకు సేవచేసినట్టుకాగలదనిజయప్రకాశ్ అన్నారు.

పూనాకు ప్రధాని నెహ్రూ రాక

పూనా, ఏప్రిల్ 9

ప్రధాని నెహ్రూ నేడు ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు. వీరివెంట భారత అణుశక్తి కమీషన్ కార్యదర్శి డాక్టర్ హోమిభాభాగూడ వచ్చారు.

కైరో సందర్శనకు నెహ్రూ అంగీకారం

బొంబాయి, ఏప్రిల్ 9

కామన్‌వెల్త్ ప్రధాన మంత్రులసమావేశంలోపాల్గొని భారతదేశానికి వచ్చేప్పుడు ఐక్య అరబ్ రిపబ్లిక్‌ను సందర్శించవలసినదిగా ప్రధాని నెహ్రూను తాము కోరామని ప్రెసిడెంట్ నాసర్ తెలిపారు. ప్రధాని నెహ్రూ ఈ ఆహ్వానాన్ని అంగీకరించారని భారతాధ్యక్షులమగూడా తాము కైరోకు రావలసినదిగా ఆహ్వానించామని చెప్పారు.

అమ్మకంపన్ను స్థానే ఎక్సయిజు పన్ను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసమ్మతి

హైద్రాబాద్, ఏప్రిల్ 9

అమ్మకంపన్నుస్థానేఎక్సయిజు పన్ను విధింపునకు కేంద్రంకావించిన సూచన ఆంధ్ర ప్రదేశ్‌కు సమ్మతంగా లేదని నేడు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

అమ్మకం పన్ను ఎగవేతలు ఎక్కువవుతున్నాయన్న సాకుతో యీ సూచనచేయబడినమాటనిజమేఅయినా ఎగవేతల్ని నిరోధించేందుకు ప్రభుత్వం అన్నిచర్యలూ తైకొంటున్నదనీఅమ్మకం పన్ను ఒక స్థాయిలో ఎగవేయబడినా నుడి స్థాయిలోనైనా వసూలౌతుంది గాని ఎక్సయిజు పన్ను ఒకసారి ఎగవేస్తే ఇకఅది నష్టపోయినట్లే కాగలదనీ ఆ ప్రభుత్వ ప్రతినిధి వివరించారు. పైగా అమ్మకం పన్నువల్ల ఆదాయం అభివృద్ధిఅయ్యే అవకాశాలున్నాయని ఆయన అన్నారు.

1959 - 60 లో రాష్ట్రంలో అమ్మకం పన్ను వసూళ్ళు 10 కోట్లు. వర్తమానార్థిక సంవత్సరంలో పొగాకు, చక్కెర తదితర వస్తువులపై కేంద్రం ఎక్సయిజు పన్ను వాటాగా ఇచ్చే 3 కోట్లతో పాటు రు 14 కోట్లువసూళ్లు ఉండవచ్చునని అంచనా.

అగ్గిపెట్టెలవిషయంలో వలెనేకొన్ని కొన్ని వస్తువులలో మాత్రం అమ్మకం పన్నుకు బదులు ఎక్సయిజు పన్ను పరిశీలించి చూస్తామనికూడా ఆయన అన్నారు.

కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి లోకసభలో యిటీవల కేంద్రం సూచనను చాలా రాష్ట్రాలు ఒప్పుకున్నాయి కొన్ని గట్టి రాష్ట్రాలు ఒప్పుకోలేదనిప్రస్తావించి ఉన్నారు.

దళారీలతొలగింపుకు సహకారసంఘాలకృషి

అత్యవసరమని గీతపారిశ్రామికుల సభలో శ్రీ సంజీవయ్య అభిభాషణ

హైద్రాబాదు, ఏప్రిల్ 9

తెలంగాణా గీతపారిశ్రామిక సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం నిన్న జూబ్లీహాలులోప్రారంభిస్తూ ఈ సహకార సంఘాలలో గీత పరిశ్రమకు చెందనివారు పెట్టుబడిదారులు సభ్యులుగా వుండరాదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు. గీతపారిశ్రామికులు చేరుగా అధికారుల సహాయంతో పనిచేయాలని, అధికారుల సేవలు వీరికి ఎల్లప్పుడు లభించేట్లు ప్రభుత్వం చూడగలదన్నారు. ఈసదస్సుకు (సెమినార్) ఆబ్కారి, లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. గీత పారిశ్రామిక సహకార సంఘాలకు చెందిన 2 వందల మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయినారు. ఇదివరకు ఆబ్కారీ మంత్రులలో కంట్రాక్టర్లే చేలాలుపాడి అధికంగా ఆర్జించే వారని, కష్టించి పనిచేసే గీత పారిశ్రామికునికి దక్కే మిగిలేదికాదని శ్రీ సంజీవయ్య అన్నారు. కాని యిప్పుడు సహకార సంఘాల స్థాపన ద్వారా వీరిపరిస్థితుల బాగుపరుచుటే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. రెండేండ్ల క్రితం ప్రయోగాత్మకంగా ప్రారంభమయిన ఈఉద్యమానికి ఇప్పుడు తెలంగాణాలో 150 సంఘాలున్నాయన్నారు. నిజమయిన గీత పనివానికి అధికలాభం చేకూరినట్లయిన పక్షంలో ప్రభుత్వానికి కొన్ని లక్షలు నష్టమైనా పరవాలేదన్నారు.

ప్రతి సహకార సంఘంలో ఉండే దోషాలను తొలగించుటకు వీలుగా అదనపు సహకార సంఘాన్ని ఏర్పరచాలన్నారు శ్రీ సంజీవయ్య. గీత పారిశ్రామిక సంఘాలు కేవలం కల్లు అమ్ముటవరకే పరిమితం కాక నారి ఆదాయాన్ని పెంచుటకు వీలుగా చాపలు మొదలగు చేవృత్తులను ప్రారంభించాలన్నారు. శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షతలో అభివృద్ధి చెందిన చేనేత సహకార సంఘాలనుచూచి గీత పారిశ్రామిక సహకార సంఘాలు పాఠం నేర్చుకోవాలన్నారు. అధికారులు వీరి తప్పులను పట్టుటకాక వీరికి తగువిధంగా సహాయపడాలని సలహాయిచ్చారు. సహకార సంఘ చట్టం గురించి మాట్లాడుతూ అది 1933లో సిద్ధం చేయబడినది గావున దానిని ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా మార్చుటలో అసంగతమేమీ లేదన్నారు.

ఇద్దరు ఆబ్కారీ డిప్యూటీ కమీషనర్లు, మరియిద్దరు సహకార సంఘ సంయుక్త రైరెక్టర్ల నేతృత్వంలో ఈ సదస్సు రెండు విభాగాలుగా పనిచేయాలని శ్రీ కొండాలక్ష్మణ్ సలహా ఇచ్చారు.

రివెన్యూబోర్డు సభ్యులు కూడ ఈ సదస్సుకు సహాయపడ గలరన్నారు.

హిందీ ప్రచార సభ పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 9

హైద్రాబాద్ హిందీ ప్రచార సభ తరపున గత ఫిబ్రవరిలో జరిగిన హిందీ పరీక్షలకు చెందిన కొన్ని ఫలితాలు యీరోజున ఇస్తున్నాం.

విశారద పరీక్షలో ప్రథమ తరగతి యందు మెరిట్‌వారీగా శ్రీమతి అనసూయాకుమారి (మిర్యాలగూడా) ప్రథమస్థాయిలో ఎస్.కె అబ్దుల్ రహమాన్ (కామారెడ్డి),ద్వితీయస్థాయిలో డి. రామనారాయణ (వరంగల్) తృతీయ స్థాయిలో ఉత్తీర్ణులయ్యారు.

ఉత్తమ పరీక్షలో ప్రథమ తరగతి యందు మెరిట్‌వారీగా శ్యాంరావు పగారే (బారంగాబాద్) ప్రథమ స్థాయిలో కుమారి లైలా (వరంగల్) ద్వితీయస్థాయిలో, పెగళ్ళపాటి సత్యనారాయణ(వెంకటాపురం), తృతీయ స్థాయిలో ఉత్తీర్ణులయ్యారు.

(స్థలాభావంవల్ల పూర్తి ఫలితాలనుఇవ్వజాలకపోతున్నందుకుచింతిస్తున్నాం—

శ్రీరామ భక్త సమాజము (జనరల్ బజారు) ఆధ్వర్యాన జరుగుతున్న శ్రీ సీతారామ కల్యాణోత్సవాలందు 8 వ తేదీ శుక్రవారము నాడు వర్షము వలన ఆపివేయబడిన కార్యక్రమముఆదివారంనాడేర్పాటైంది.

ఉదయం పూజాదికాలు, సాయంత్రం 6 గంటలకు లలితసంగీతము శ్రీ చిత్తరంజన్, శ్రీ ఎ. యస్. రామానుజం అండ్ పార్టీ అర్కెస్ట్రా విమ్మట కూచిపూడి నృత్యము- (కుమారి సి. హెచ్.పార్వతి—శ్రీ భాగవతులరామకోటయ్య శిష్యురాలు), పికెట్ శ్రీ ప్రసన్నాంజనేయ భక్తసమాజమువారి భజన, శ్రీ ట్రిప్టి లక్ష్మీనరసింహశర్మగారే ఉత్తర గోగ్రహణ హరికథఉంటాయి.

త్వరలో నగరంలో బాలికల హాస్టల్ నిర్మాణం

మహిళా విద్యారంగంలో మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి కావించిన సేవకు చిహ్నంగా వజ్రోత్సవ సమితి నిర్ణయం

హైద్రాబాద్, ఏప్రిల్ 9

గత నలభై సంవత్సరాలుగా తెలంగాణ ప్రజానీకానికి ముఖ్యంగా మహిళల విద్యారంగం పట్ల ప్రముఖంగా శ్రీ కొండా వెంకటరంగారెడ్డి కావించిన సేవదృష్ట్యా హైద్రాబాద్ నగరములో ఒక బాలికల హాస్టల్‌ను నిర్మించాలని శ్రీ కె. వి. రంగారెడ్డి వజ్రోత్సవ నిర్వాహకసమితి నిర్ణయించింది.

వజ్రోత్సవాల్ని ఘనంగా జరుపడానికియీసమితి నిధినిప్రోగుచేస్తున్నది. రాష్ట్రం లో ప్రజా నైతన్యానికి ఎంతగానో పాటుపడి స్వరాజ్యోద్యమం లోను, ఆ పిమ్మట ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడిననాటి నుండి మంత్రి పదవిని నిర్వహిస్తూ అధికార హోదాలోను శ్రీ కొండా వెంకటరంగారెడ్డి తెలంగాణప్రజలకు చేసిన సేవ నిరుపమానమైనది. పేదలపట్ల, గ్రామప్రజల పట్ల ఆయనకుగల ఆదరాభిమానాలు శ్రద్ధాసక్తులు, ఆయనకు గల న్యాయదృష్టి, కులమతవర్ణ వర్గ విభేద రహితమైన దృక్పథము ఎల్లరకు సుపరితం. ఇటువంటి నాయకుని వజ్రోత్సవాలకు సర్వులూ తోడ్పడడం అందుకు దోహదకరం విధ్యుక్త ధర్మం అని వజ్రోత్సవ నిర్వాహక సమితి కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

వజ్రోత్సవాల నిర్వహణారు, బాలికల హాస్టల్ నిర్మాణానికిగాను విరాళాలువసూలుచేసారు నాజాపాపేట్ ఆటప్రోల్, 219, బోల్టన్ రోడ్, సికింద్రాబాద్ చిరునామాకు సంపాల్సిందిగా విజ్ఞప్తిచేస్తూ మంత్రులు నగర ప్రముఖులు 19 మంది కావించిన సంయుక్త ప్రకటనకూడా విడుదలైంది. ఈప్రకటనపై సంతకాలుచేసినవారు: శ్రీ యు సులు డి. సంజీవయ్య, అబ్బూరి సత్యనారాయణరాజు, ఎం. నరసింగరావు, ఎస్. రామచంద్రారెడ్డి, ఎ. కాశీశ్వరరావు, ఎం. హనుమంతరావు, మిహీదీనవాజ్‌జంగ్, జస్టిస్ బి. లు [illegible], పన్నాలాల్ పిట్టీ, పి. హనుమంతరావు, అక్బరుద్దీన్, పి. ఎల్. [illegible], అజాముద్దీన్, [illegible] సూర్యనారాయణ, అహ్మద్‌బిఖాన్, డి. డి. ఇటాలియా, జె.వి. నరసింగరాపు —

గుంటూరుజిల్లాజాయింట్ కలెక్టర్

గుంటూరు, ఏప్రిల్ 9

గుంటూరుజిల్లా జాయింటు కలక్టరుగా డిప్యూటీ కలక్టర్ టి. లక్ష్మారెడ్డి బాధ్యతలు చేపట్టుకొన్నారు

ఉభయపక్షాలు కోరితే కాశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం

ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో ఆఫ్రికా ఆసియా శక్తులు బలపడాలని జనరల్ శ్రీ నాసర్ వాంఛ

బొంబాయి, ఏప్రిల్ 9

ఐక్య అరబ్‌రిపబ్లిక్ అధ్యక్షులు జనరల్ నాసరుప్రపంచంలో శాంతి, న్యాయం బలపడుటకు "నైతిక శక్తులు" సమైక్యం కావాలన్నారు. ఈజిప్టు-భారతదేశాల మైత్రిని నైతిక శక్తిని బలపరచే ధ్యేయంతోనే తాము భారతదేశం దర్శించామన్నారు వీరు పత్రికా సమావేశాన్ని జరిపారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం గుర్తింపు పత్రాల చట్టాన్ని తాత్కాలికంగా అమలు జరుపకుండా ఆపడం ప్రపంచంలోని నైతికశక్తులకు విజయమని వర్ణించారు.

సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఆసియా దేశాలమధ్య స్నేహాన్ని బలపరుచుటద్వారా ఆసియా- ఆఫ్రికా దేశాల సంఘటితశక్తాన్ని పెంపొందింపవచ్చునని ఆ ఉద్దేశ్యంతోనే తాము లొంబాయిలో ఆసియాలోని సంయుక్త అరబ్ రిపబ్లిక్ కాయబారుల సమావేశాన్ని జరిపామనిఅన్నారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా ఆసియా ఆఫ్రికా రాజ్యాలు సంఘటితమవడం అవసరమన్నారు.

ప్రెసిడెంటు నాసర్ భారత దేశంలో పన్నెండు రోజుల పర్యటనను పూర్తిచేసుకొని రేపు పాకిస్తాను వెళ్ళుతున్నారు. ఈ సందర్భంగా నేడు పత్రికా సమావేశాన్ని జరిపారు.

శ్రీ నాసర్ తాము నెహ్రూతో జరిపిన సమావేశాలందు ఉభయ దేశాలకు సంబంధించిన సమస్యలనే కాక ప్రపంచ సమస్యల చర్చించామని అందు దక్షిణాఫ్రికా సమస్య గూడా కలదని సూచించారు. ప్రెసిడెంటు నాసర్ ప్రధానినెహ్రూల మధ్య జరిగిన సంప్రదింపుల గూర్చి రేపు సంయుక్తప్రకటన ఒకటి వెలువడగలదు. ఇండియా చైనామధ్య ఉత్పన్నమైన సరిహద్దువివాదం బాండుంగ్ సూత్రాలకు అనుగుణంగా పరిష్కృతం కావాలని కాంక్షించారు. అన్ని వివాదాలు శాంతియుతంగా పరిష్కృతం కావడం శ్రేయస్కరమన్నారు. కాశ్మీర్ సమస్యపై ఒకరువర్గాన్ని వేయగా ఇండియా పాకిస్తాన్‌లు కోరినచో మధ్యవర్తిత్వం వహించుటకు తాము సిద్ధమేననిఅన్నారు. ఈ సమస్యపరిష్కృతం కావలసిన దేననిదీనివల్ల ఉభయదేశాలకుచిక్కులు కలుగుతున్నాయని అభిప్రాయపడినారు. పాకిస్తాన్ ఇండియాకుచెందాలన్నారు.

దళారీలతొలగింపుకు సహకారసంఘాలకృషి

అత్యవసరమని గీతపారిశ్రామికుల సభలో శ్రీ సంజీవయ్య అభిభాషణ

హైద్రాబాదు, ఏప్రిల్ 9

తెలంగాణా గీతపారిశ్రామిక సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం నిన్న జూబ్లీహాలులోప్రారంభిస్తూ ఈ సహకార సంఘాలలో గీత పరిశ్రమకు చెందనివారు పెట్టుబడిదారులు సభ్యులుగా వుండరాదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు. గీతపారిశ్రామికులు చేరుగా అధికారుల సహాయంతో పనిచేయాలని, అధికారుల సేవలు వీరికి ఎల్లప్పుడు లభించేట్లు ప్రభుత్వం చూడగలదన్నారు. ఈసదస్సుకు (సెమినార్) ఆబ్కారి, లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. గీత పారిశ్రామిక సహకార సంఘాలకు చెందిన 2 వందల మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయినారు. ఇదివరకు ఆబ్కారీ మంత్రులలో కంట్రాక్టర్లే చేలాలుపాడి అధికంగా ఆర్జించే వారని, కష్టించి పనిచేసే గీత పారిశ్రామికునికి దక్కే మిగిలేదికాదని శ్రీ సంజీవయ్య అన్నారు. కాని యిప్పుడు సహకార సంఘాల స్థాపన ద్వారా వీరిపరిస్థితుల బాగుపరుచుటే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. రెండేండ్ల క్రితం ప్రయోగాత్మకంగా ప్రారంభమయిన ఈఉద్యమానికి ఇప్పుడు తెలంగాణాలో 150 సంఘాలున్నాయన్నారు. నిజమయిన గీత పనివానికి అధికలాభం చేకూరినట్లయిన పక్షంలో ప్రభుత్వానికి కొన్ని లక్షలు నష్టమైనా పరవాలేదన్నారు.

ప్రతి సహకార సంఘంలో ఉండే దోషాలను తొలగించుటకు వీలుగా అదనపు సహకార సంఘాన్ని ఏర్పరచాలన్నారు శ్రీ సంజీవయ్య. గీత పారిశ్రామిక సంఘాలు కేవలం కల్లు అమ్ముటవరకే పరిమితం కాక నారి ఆదాయాన్ని పెంచుటకు వీలుగా చాపలు మొదలగు చేవృత్తులను ప్రారంభించాలన్నారు. శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షతలో అభివృద్ధి చెందిన చేనేత సహకార సంఘాలనుచూచి గీత పారిశ్రామిక సహకార సంఘాలు పాఠం నేర్చుకోవాలన్నారు. అధికారులు వీరి తప్పులను పట్టుటకాక వీరికి తగువిధంగా సహాయపడాలని సలహాయిచ్చారు. సహకార సంఘ చట్టం గురించి మాట్లాడుతూ అది 1933లో సిద్ధం చేయబడినది గావున దానిని ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా మార్చుటలో అసంగతమేమీ లేదన్నారు.

ఇద్దరు ఆబ్కారీ డిప్యూటీ కమీషనర్లు, మరియిద్దరు సహకార సంఘ సంయుక్త రైరెక్టర్ల నేతృత్వంలో ఈ సదస్సు రెండు విభాగాలుగా పనిచేయాలని శ్రీ కొండాలక్ష్మణ్ సలహా ఇచ్చారు.

రివెన్యూబోర్డు సభ్యులు కూడ ఈ సదస్సుకు సహాయపడ గలరన్నారు.

బనారస్ చీరెలు

వివాహాలకోసం [illegible] స్టాకువచ్చినవి.

దయచేసి [illegible]

నీలకంఠం సర్సింలు

బట్టలదుకాణం

కోఠి, సుల్తాన్ బజార్, హైద్రాబాదు

A. A.

పెండ్లిండ్లకు మరియు శుభకార్యములకు క్రొత్త సరుకులు

బనారసు, బెంగ్లూరు, ధర్మావరం, కంచి, పట్టుచీరలు మరియు. గద్వాల, గుంటూరు, కోయంబత్తూరు మొదలగు ప్రాంతముల. మరియు మిల్లు బన్నీ, మెట్టూరు బట్టలు దొరుకును.

ESTD:1914 KR PHONE 4707

కెంచె రాజయ్య సిల్కు మరియు చేనేత బట్టల దుకాణం

కోఠి, సుల్తాన్ బజార్, హైదరాబాద్(ఆ.ప్ర)

వివాహములకు అధునాతన స్టాకువచ్చినది.

అనేక కొత్తరకాల సరకులు

ఉలన్ సూటింగ్, [illegible], [illegible], [illegible], [illegible], [illegible], [illegible], [illegible]

ప్లాటిస్సు: బి న్నీ మిల్ క్లాత్.

ఆర్. వెంకోజీ,క్లాత్‌మర్చంట్

పత్తరుగట్టి రోడ్ (ఫోన్ : 4769) హైదరాబాదు.

బ్రాంచి:- ఆర్. పి. వర్మ

పత్తరుగట్టి - హైద్రాబాదు.

A A.

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి అమెరికన్ నిపుణునిఅభిప్రాయాలు

నగరంలో టైలర్‌వుడ్ సమాలోచనలు

హైదరాబాద్, ఏప్రిల్ 9

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపారిశ్రామికాభివృద్ధికై రాష్ట్రప్రభుత్వము, రాష్ట్రములోని పారిశ్రామికులు తగు కృషి చేయవలసి ఉంటుందనీ కారణాంతరాలవల్ల దేశములో అనేక ప్రాంతాలకన్న ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నమాట నిజమేనని ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయపు ఆర్థిక వ్యవహారాల నిపుణుడు టైలర్‌వుడ్ గత రాత్రి రిట్జుహోటల్‌లో తన గౌరవార్థము ఆంధ్రప్రదేశ్ వాణిజ్య వ్యాపారాల ఛేంబర్ వారిచ్చిన అల్పాహార విందు సందర్భముగా తెలియ బరిచాడు.

టైలర్‌వుడ్ నిన్న తేదీన హైదరాబాదు వచ్చాడు. ముఖ్యమంత్రి, పరిశ్రమలమంత్రి తదితర ప్రభుత్వాధికారులతోను, స్థానిక పారిశ్రామిక రంగ ప్రముఖులతోను ఆయన గత రెండు రోజులుగా సమాలోచనలు జరిపాడు. నిన్న ఆయన గవర్నరునుకూడా కలిశాడు.

ఈ చర్చల్లో తాను రాష్ట్రపారిశ్రామిక ప్రగతికై ప్రతివారూ ఎంతో ఆతురతతో ఉన్నారనీ రెండు ప్రధాన కలు కొనసాగినా నిరుద్యోగ సమస్య తీరలేదనీ నిరుద్యోగ సమస్య తీరాలంటే పారిశ్రామిక ప్రగతి అవశ్యకమనీ టైలర్‌వుడ్ అన్నాడు.

ప్రయివేటు యజమానులతోగాని ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వాలతోగాని నేరుగా కలిసి పనిచేయడము అమెరికా ప్రభుత్వానికిసాధ్యపడదని టైలర్‌వుడ్ నిన్నటి ప్రసంగములో స్పష్టపరిచాడు. ఏదైనా కేంద్రప్రభుత్వముతో సంప్రదించిన మీదటనే జరగాలి. అందువల్ల రాష్ట్రములోని ప్రయివేటు యజమానులు అమెరికాలోని ప్రయివేటు యజమానులతో కలిసి ఒక ఒప్పందానికి వచ్చి తామే విదేశద్రవ్యం సాధించుకొని ఆ విధముగా కేంద్రాంగీకారాన్నికూడా సాధించుకోడము మంచిదని టైలర్‌వుడ్ సూచించాడు. ప్రభుత్వరంగములో జరుగుతున్న కృషికాక మరో పెట్టిలైజరు ఫ్యాక్టరీకి ఇతర పరిశ్రమలకు రాష్ట్రములో అవకాశమున్నట్లు టైలర్‌వుడ్ తెలిపాడు.

భారత దేశములో పరిశ్రమల అభివృద్ధికై పనిచేసేందుకు అమెరికా పారిశ్రామికుల శ్రద్ధాసక్తులు ఇనుమడిస్తున్నాయని ఆయన అన్నాడు.

అమెరికానుండి ప్రయివేటు పెట్టుబడులవిషయంలో భారతప్రభుత్వము ఏమీ ఆటంకాలు పెట్టడంలేదని కూడా టైలర్‌వుడ్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నాడు. భారత ప్రభుత్వ పన్నుల విధానాన్ని, కార్మిక విధానాన్ని ఆయన ప్రశంసించాడు.

హైదరాబాద్ ఉపాధ్యాయుడు శ్రీమాచర్ల రామారావు ధన్యవాదాలర్పించారు.

న్యాంగాలో భారీ అరెస్టులు : విస్తృతంగా అనుమతి పత్రాల వ్యతిరేకోద్యమం

కేప్‌టౌన్, ఏప్రిల్ 9

దక్షిణాఫ్రికా చరిత్రలో ఎన్నడూ నివిని ఎరుగనంత భారీయెత్తున నిన్న అరెస్టులు సాగాయి. పనుల్లోకి వెళ్ళ నిరాకరించిన 1526 మంది ఆఫ్రికన్ స్త్రీ పురుషుల్ని నిన్న అరెస్టు చేశారు. అరెస్టయిన వారిని రెండు మైళ్ళ దూరానగల ఒక పోలీసు స్టేషన్‌కు కొంపోయి అక్కడ రకరకాల పరీక్షించి 162మందిని మాత్రం అరెస్టులో ఉంచి మిగిలిన వారిని విడుదలచేశారు.

ఈ భారీ అరెస్టులు నిన్న న్యాంగాలో జరిగాయి. న్యాంగాలో ఇల్లు ఇల్లు కూడా శోధించబడుతున్నది.

మార్చి 21 న పాన్ ఆఫ్రికనిస్టు కాంగ్రెసు ప్రారంభించిన అనుమతి పత్రాల వ్యతిరేకోద్యమం మరింత తీవ్రతరం కావించబడగలదనీ ఆఫ్రికన్ ప్రజలు ఇక అనుమతి పత్రాలు ఉంచుకోదలచడంలేదని అధికారులకు తెలుపడానికి యీ ఉద్యమం విస్తృతపరుపబడుతుందనీ గతరాత్రి ఒక ప్రకటన వెల్వడింది.

"పగయు గల్గెనేని పాయునె గూఢమై
మ్రాన నగ్నియున్న మాడ్కినుండు గాన
నమ్మిచేల కాలాంత రంబునన్నైన జెడును
సందియమ్ము వలదు".

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఏప్రిల్ 10

ఆదివారము

ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణలు

జూలై నెల చివరలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశములో భూ సంస్కరణలకు సంబంధించిన బిల్లు యావదాంధ్ర ప్రదేశ్‌కు వర్తించునట్లుగా రూపొందించబడి ప్రవేశపెట్టబడగలదు. వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితికిని మరియు తత్సంబంధమైన కొన్ని అంశములకును సంబంధించిన బిల్లు 1958 సంవత్సరము జూలై నెల గెజెటులో ప్రకటితమై యుండెను. తరువాత యీ బిల్లు శాసనసభచేత సెలెక్టు కమిటికి నివేదించబడినది. సెలెక్టు కమిటి పరిశీలన తరువాత, తగు సూచనలతో యీసారి జరుగనున్న శాసనసభముందు యీ బిల్లు రాగలదు. సెలెక్టు కమిటి యేమి సూచనలు చేయునో చూడవలసియున్నది. ఈ సందర్భమున కొన్ని ఊహాగానాలు జరుగుచు, పత్రికలలో కొంత చర్చ ప్రారంభమైనది.

పైన పేర్కొనిన చిత్తు బిల్లులో ప్రతి సంవత్సరానికి అయిదువేల నాలుగునూర్ల రూపాయల ఆదాయము రాగల భూమి (అది యే తరగతికి సంబంధించినదో, ఆ తరగతి ఆదాయ ప్రమాణము ప్రకారము) గరిష్ఠ పరిమితిగా నిర్ణయింపబడియుండెను. ఈగరిష్ఠ పరిమితిలో తోటలు మొదలైనవానికి మినహాయింపు యిచ్చుట జరుగలేదు; అంతకుముందు తెలంగాణయందు అమలు చేయబడిన శాసనము ప్రకారము యీ గరిష్ఠ పరిమితి మూడువేల ఆరు నూర్ల రూపాయలుగా నిర్ణయింపబడినది. కాని యిందులో తోటలు మొదలైనవానికి మినహాయింపు యిచ్చుట జరిగినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గెజెటులో ప్రకటించిన బిల్లును ప్లానింగ్ కమిషన్ ఆమోదమునకు పంపగా, వారు యీ గరిష్ఠ ఆదాయమైన అయిదువేల నాలుగు నూర్లకు తగ్గించవలెననియు, దానితో పాటు తోటలు మొదలైనవానికి మినహాయింపులు యీయవలెననియు, యీ మినహాయింపులను చేయుట అన్ని రాష్ట్రాలలో జరుగుచున్నదనియు తెలిపియుండిరి. ప్రస్తుతము సెలెక్టు కమిటి యీ అంశమునుగూడ విచారించవలసి యుండును.

శార్వరి సం॥ చైత్ర శు॥ చతుర్దశి
రా 8-53 ఉ ఫ సా 5-53
రా వ 1-57 మొ: 8-29 వరకు
(శాలివాహన శకము: 21-1-1882)
1960 ఏప్రిల్ 10 ఆదివారము

శార్వరి సం॥ చైత్ర శు॥ పూర్ణిమ
రా 1-57 హస్త సా 4-55
రా వ 12-26 మొ: 1-56 వరకు
(శాలివాహన శకము: 22-1-1882)
1960 ఏప్రిల్ 11 సోమవారము

ఈవారము మద్రాసు ప్రభుత్వము భూ సంస్కరణల బిల్లును ప్రవేశపెట్టినది. ఈ బిల్లులోని అంశములు యీ సందర్భమున మనము చదగియున్నవి. ఇందులో ఆదాయము ప్రమాణముగా తీసికొనుట జరుగలేదు; భూమి విస్తీర్ణమును ప్రమాణముగా తీసికొనుట జరిగినది; అనగా అయిదుగురు వ్యక్తులుగల కుటుంబానికి ఉండవలసిన భూమి గరిష్ఠ పరిమితి ముప్పది స్టాండర్డు ఎకరాలుగా నిర్ణయింపబడినది. స్టాండర్డు ఎకరానికి నిర్వచనము కూడ యీయబడినది; ప్రతి సంవత్సరానికి పన్నెండు నెలలు ఫలప్రదముగానుండు భూమిని స్టాండర్డు ఎకరపు భూమిగా నిర్ణయించుట జరిగినది. ఈ దృష్టితో ఆంధ్రప్రదేశ్‌లోని భూమిని పరిశీలించవలసియుండును. ఆంధ్రప్రదేశ్‌లో యీస్టాండర్డు ఎకరపు నిర్వచనముక్రింద చేరగల భూమి లేదని చెప్పినచో అతిశయోక్తి కాజాలదు. ఈ దృష్టితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో భూమి యొక్క గరిష్ఠ పరిమితిని నిర్ణయించుట బాగుండగలదు.

మద్రాసు రాష్ట్రములో వలెనే ఆంధ్రప్రదేశ్‌లోగూడ ఆదాయానికి బదులుగా భూమి విస్తీర్ణమును ప్రమాణముగా తీసికొని గరిష్ఠ పరిమితిని నిర్ణయించుట బాగుండగలదు. ఇందుకొరకు యిదివరకు తెలంగాణములో జరిగినట్లు వివిధ జిల్లాల భూమిని దాని సారము ప్రకారము తరగతులుగా విభజించి, గరిష్ఠ పరిమితిని నిర్ణయించుట సమంజసము కాగలదు. సెలెక్టు కమిటి యీ అంశమును పరిశీలించగలదని ఆశించుచున్నాము.

ఆంధ్రప్రదేశ్‌లో యీ విధముగా ఏడు, యెనిమిది తరగతులుగా భూమిని దాని సారము ప్రకారము విభజించవచ్చును. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి తరగతి మేలి భూమియొక్క కనిష్ఠ ప్రమాణము తొమ్మిది నుండి పది యెకరాల వరకు నిర్ణయించి, దానికి నాలుగున్నర వంతుల మట్టుకు గరిష్ఠ ప్రమాణమును నిర్ణయించుట సమంజసముగా నుండగలదు. మద్రాసు ప్రభుత్వము చేసిన నిర్ణయము సుదృష్టిలో నుంచుకొనినప్పుడు. ఆంధ్రప్రదేశ్ మేలి రకపు భూమి కనిష్ఠ పరిమితి తొమ్మిది నుండి పది యెకరాలుగా నిర్ణయించుట (గరిష్ఠ పరిమితి దీనికన్న నాలుగున్నర వంతులు యెక్కువ) న్యాయముగా నుండగలదని మేము సూచించుచున్నాము. కడమ తరగతులు భూమికి ఆయా తరగతి నిష్పత్తి ప్రకారము కనిష్ఠ పరిమితిని నిర్ణయించుట బాగుండగలదు.

ఈ సందర్భమున మేలి రకపు మొదటి తరగతి భూమి కనిష్ఠ పరిమితిని తొమ్మిది లేక పది యెకరాలుగా నిర్ణయించినచో, గరిష్ఠ పరిమితి దానికి నాలుగున్నర రెట్లు అయినందు వలన, తెలంగాణలో యిప్పుడు అమలులోనున్న భూ సంస్కరణల పద్ధతి తలక్రిందులై, భూమి యజమానులు యీ నూతన శాసనము వలన లాభము పొంది, కోల్పోయిన భూములను తిరిగి గరిష్ఠ పరిమితి వరకు స్వాధీనము చేసికొనగల ప్రమాదము కలదని కొందరు ఆక్షేపించుచున్నట్లు చెప్పబడుచున్నది. కొంచెము ఆలోచించినచో యీ ఆక్షేపణ సరియైనది కాదని వెల్లడియగుచున్నది. ఎందుకనగా తెలంగాణమున అమలులోనున్న శాసనము నందు భూమి యజమాని కనిష్ఠ పరిమితియొక్క మూడు రెట్లకన్న యెక్కువ భూమిని స్వాధీనపరచుకొనుటకు వీలు లేదు; యీ పరిమితి, నిర్ణయింపబడిన గరిష్ఠ పరిమితికన్న తక్కువగా నున్నది. అందుచేత యీ ఆక్షేపణ నిరాధారమైనదని చెప్పవచ్చును. భూమి సంస్కరణల శాసనము అమలు చేయునప్పుడు వ్యవసాయ వృత్తి రైతుకు లాభసాటియైన వృత్తిగా వుండవలసిన ఆవశ్యకతను గుర్తించి పాటించవలసి యుండును.

డాక్టర్ జైసూర్య షష్టిపూర్త్యుత్సవం

ఈ నెల 10, 11 తేదీల్లో హోమియో సదస్సు గూడా

హైదరాబాద్, ఏప్రిల్ 9

గాంధిభవన్‌లో ఈ నెల 10, 11 తేదీలలో డాక్టర్ ఎస్.ఎమ్. జైసూర్య షష్టిపూర్తి ఉత్సవం మరియు హోమియోపతిక్ కన్వెన్షన్‌ను జరుపుటకు ఏర్పాట్లు పూర్తి అయినవి. జైసూర్య షష్టిపూర్త్యుత్సవానికి రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహిస్తారు. హోమియో సదస్సుకు జయసూర్య అధ్యక్షత వహించగలరు. దీనిని శ్రీ ఆరావముదు అయ్యంగార్ ప్రారంభిస్తారు. డాక్టర్ శంకరన్ ఏప్రిల్ 11న జరిగే శాస్త్రీయ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంలో సావనీర్ గూడా ప్రచురింపబడుతున్నది

హైదరాబాద్, ఏప్రిల్ 9.

సాఫాల్‌నగర్‌లోని భూసార సంరక్షణ కేంద్రం 1960-61 వ సంవత్సరములోకూడా పనిచేయడానికి ప్రభుత్వం ఆమోదించింది. ఈపథకానికియీ కాలంలో రూ. 40,000 లు ఖర్చవుతుంది.

* బాతాఖానీ *

ఈ వారమంతా రైల్వేల్ని గురించి మారిపొయ్యడంతో సరిపోతుంది. రేడియోలో రోజుకొక రైల్వే ప్రసంగం ఉంటుంది, పత్రికల్లోకూడా రైల్వే వ్యాసాలు నిండిపోతాయి. ఇంతకూ యీ వారమంతా దేశంలో రైల్వే వారోత్సవాలు జరుగుతున్నాయి.

మొన్న మొన్ననే దేశమంతటా ప్రచారోగ్య దినోత్సవం జరిగిందా? రాజకీయ పరపతులు ధనమూ ఉన్నంత మాత్రాన కులాసాగా వైద్య కళాశాలల్లోచేరి కాలక్షేపపు చదువులు చదివి వృత్తిపట్ల గాని, విద్యపట్ల గాని గౌరవాభిమానాలు లేకపోవడం అటుంచి మళ్ళీ పరపతికుపయోగించి ఉద్యోగాలు సంపాదించుకొని "సిస్టర్లు"తో "బాతాఖానీలు" కొడుతూరోగులపట్ల శ్రద్ధలేని-నిజాయితీలేని-డాక్టర్ల అజమాయిషీలో స్థానికంగా ఉంచే అసుపత్రుల్ని మనం బాగు చేసుకోలేక పోతున్నాం గాని ప్రచారోగ్యాన్నిగూర్చి నలుగురితో పాటు నారాయణా అన్నట్లు "దినాలూ" "వారాలూ" జరపడానికేమిటి అభ్యంతరం?

ఇలాగే రైల్వే వారోత్సవాలు కూడాజరుపుతూ ప్రయాణీకులపాధిమికావసరాలూ కనీసావసరాలూ రైల్వేల్లో తీరడమే లేదుగాని లండన్‌లోనో, వాషింగ్టన్‌లోనో, మాస్కోలోనో ఉన్నట్లు రైళ్ళు ఉండాలన్న ఆదర్శం పెట్టుకొని ఒకటి రెండునమూనాలు తయారుచేసి ఒకటి రెండు రైళ్ళలో "ప్రయోగ పూర్వకంగా" ప్రవేశపెట్టి సంతోషపడితే మాత్రము అభివృద్ధి కాదా యేమిటి? మన రైల్వేలు ఆలోచించని అభివృద్ధికర పద్ధతిలేదు ఏర్‌కండిషన్డ్ బోగీలు ఉన్నాయా? ఎలక్ట్రిక్ రైళ్ళు ఉత్పత్తి అవుతున్నాయా? రైళ్ళలో ఆకాశవాణి సంగీతం వినిపించుతున్నారా? రైళ్లకోసం వేచిఉండే ప్రయాణీకులకు స్టేషన్‌లలో డాక్యుమెంటరీ ప్రదర్శనలు చూపిద్దామనుకుంటున్నారా? ప్రయాణీకుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని కొత్తరైళ్ళు వేస్తున్నారా? (పాత రైళ్ళు తీసివేస్తే లెక్కేమిటి? ఫలితం హళ్ళికి హళ్ళి సున్నకు సున్న అయితే మాత్రం కొత్తరైళ్ళు పడుతున్నాయా లేదా? ప్రశ్నకు సరయిన జవాబు మాత్రమే అవసరం!)

అసలు, అయినాఎంతచేసినా తృప్తి పడనితత్వం ఒకటి ఏర్పడింది లెదురూ! ప్రతిదానికీ ఆందోళనాత్మక దృక్పథం ఎక్కువైపోతున్నది. ఏమంటారు? ఆఁ, ఏమంటారు? లేకపోతే కాశీకిపోయినా కాటికి పోయినా ఒకటే అనే రోజుల్లోకి పొమ్మని ఎవ్వరూ అనరు కదా అన్న ధైర్యం తప్పితే ఒళ్ళు హూనం కాకుండా రైలుప్రయాణం చేసిరాగల మూడో తరగతి ప్రయాణీకుని చూపించండి! డబ్బున్నవాళ్లు ఏకాలములోనైనా బాగు పడుతారు, సుఖపడతారు; అలాగే సామ్యవాద సరళి సమాజ మార్గంలో కూడా రైల్వేలు మూడో తరగతి ప్రయాణీకులనబడే ప్రోలిటేరియట్ గతి ఏమిటని ఆలోచించడం లేదు- కాని ఆలోచిస్తున్నట్లు ప్రకటనలు మాత్రం వెల్వడుతాయి. (పోనీ అంతే చాలు!)

నిద్రపోయే బోగీలు, సీట్లు రిజర్వు చేసుకొనే సౌకర్యాలు, గమ్యాన్ని చేర్చే గ్రూప్ టికెట్లు - ఇవన్నీ ఈ నాటి రైల్వేలలో ఉంటున్న విశేషాలే. అయితే ఏం? ఇవి రైలు ప్రారంభమయ్యే స్టేషన్‌లో ఎక్కే వాళ్ళకు మినహాయిస్తే మిగిలిన స్టేషన్లలో ప్రయాణీకులకు ఎందుకూ పనికిరావు ఈ విశేషాలన్నీ అక్కర్లేదు మొర్రో, ప్రతివారూ కాస్త కూర్చొని ప్రయాణం చెయ్యగలిగేట్లుగా రద్దీకి సరిపడినన్ని బోగీలు తయారు చేయిస్తేచాలు అంటే వినేవాళ్ళున్నారా? పైగాఅలా అంటే అభివృద్ధి నిరోధకపు ముద్రవేసినా వేయవచ్చు. ఈ రోజులలో రైళ్ళల్లో ఒంటరిగా ప్రయాణం చేయడమే కష్టంగా ఉంటున్నప్పుడు, పసిపిల్లలతో కుటుంబంతో ప్రయాణము చెయ్యాలంటేప్రాణాంతకమనిపిస్తుంది సుమండి! కాని యీ ఐడియా రైల్వే బోర్డువారికి ఇంకా తట్టలేదేమో: తట్టినట్లయితే యీపాటికి ఏదో ఒకటి రెండు రైళ్లలోఒకటో అరోకుటుంబపు బోగీలంటూ తయారుచేయించిప్రదర్శించి చూసేవారే!

నలభై మంది కూర్చొనే బోగీలో వంద మంది కూర్చొంటున్నారన్నవిషయంగౌరవనీయులయిన రైల్వేమంత్రి వరేణ్యులకు తెలియకనా, తెలుసు. ఆయన మాత్రం ఏమి చేయగలరు? రైళ్లలో రద్దీ తగ్గేందుకు కొత్త బోగీల తయారింపు కృషిని గురించిన పెరంబూర్ ఇంటగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ వ్యాసం ఒకటి యీ వారంలో పాఠకులు చదివినాచదవవచ్చు. (ఛీ!ఇవన్నీ వ్యాసాల్లో బాగాలేగాని ఏ రైల్లోనూ రద్దీతగ్గదు అని నిస్పృహతో మీరలాంటి వ్యాసాన్ని చదవకుండా నిరసించినా, రైల్వే బోర్డుకేమీ నష్టం వాటిల్లదు. రద్దీ సమస్య ఎలాటిదో రైళ్లఆలస్యాల సమస్య కూడా అలాంటిదే. ఏ రైలు టైంటేబిల్ ప్రకారం నడుస్తుందని ఆశించడం ప్రయాణీకుల తప్పు. ఇలాంటి ఆలస్యాలవల్ల రెండు మూడు రైళ్లు నడవాల్సిన సమయంలో ఏఒక్కరైలో రావడం దాన్లోనే జనమంతా ఎక్కి ప్రతి బోగీ "కలకత్తా చీకటి కొట్టు" కావడం జగమెరిగిన సత్యం.

ఈ కష్టాలన్నీ తీరాలని ప్రపంచ బ్యాంకు ఇచ్చే ఋణాల్ని ఇస్తూనే ఉంది. మరి ఆడబ్బు అంతా ఎలక్ట్రిక్ రైళ్ళు, ఏర్‌కండిషన్డు రైళ్ళు, సంగీతపురైళ్ళు,సినిమారైళ్ళవంటి విలాసాలకు ఖర్చు చేయకపోతే కనీసావసరాలను తీర్చేందుకు ప్రతిప్రయాణీకుడూ సుఖముగా బోగీల్లో సీట్లనంబర్లనుబట్టి కూర్చొని ప్రయాణము చేయగలిగేట్లు సాధారణ బోగీలనే వందలకొలది తయారుచేస్తే ఏమన్నా పాపము చుట్టుకుంటుందా?

చివరకు రైల్వేలు వడ్డీవ్యాపారస్తునివలె ప్రవర్తిస్తున్నాయి. వ్యాపార దృష్టి, ఆదాయము పెంపుదల దృష్టి తప్ప ప్రయాణీకులు లేమైపోతున్నారన్న ఆలోచన లేనేలేదు. పైగా ఆంధ్రప్రదేశ్ అంత భారీ స్వయము సమృద్ధ విశాలరాష్ట్రానికి ప్రత్యేక రైల్వేజోన్ అడిగితే దానికి శీతకన్ను! భాషారాష్ట్రాల ఉద్యమము లాగానే రైల్వే జోన్ల ఉద్యమముకూడా ఒకటి తయారవాలేమో! మిశ్రమ భాషారాష్ట్రాలెంత అస్తవ్యస్తపరిపాలనకు దారితీస్తాయో అలాగే మిశ్రమరైల్వేజోన్‌లు కూడా ప్రయాణీకుల్ని అష్టకష్టాలపాలు చేస్తున్నాయి.

మంచినీటి సౌకర్యాలు, సరైన కిరసనాయిలు దీపాలూ అయినా లేని స్టేషన్లు ఇంకా ఉన్నాయి. ప్రజలకు అవసరమైన రూట్లలో కొత్తలైన్లు వెయ్యమని కోరితే ధనాభావమువల్ల మూడోప్రణాళికలో కొత్తలైన్లుసున్న అన్నారు. (రెండో ప్రణాళికలోను ఇంకా దేముడు మేలుచేస్తే ప్రథమ ప్రణాళికలోను వాగ్దానాలు చేసిన కొత్తలైన్లు మూడోప్రణాళికలో చేపట్టినాట్లో ప్రణాళికలోకి బ్రాటోవరుచేసి ఐదో ప్రణాళికలో ముగిస్తే చాలు!!)

ఇంకా చిన్నచిన్న విశేషాలు బుకింగాఫీసుల్లో చిల్లరలేదని నయాపైసలు కొన్నింటిని కర్కుచు జేబులో వేసుకోడము; అవినీతి - లంచగొండితనము; టికెట్టులేని ప్రయాణీకులు; లగేజి బ్రేక్‌లో వేయకుండా బోగీలోనే ఉంచి ప్రయాణముచేసేవారు; తమ సుఖముతప్ప పరుల సుఖం చూడకుండా సీటునిండా ముసుగుతన్నిపడుకొని లేపితే పోట్లాటకు దిగేవాళ్ళు; ఇలాంటివాళ్ళ పట్ల రైల్వే అధికారుల నిర్లక్ష్యము; ఇంకా ఎన్నో...

పౌరధర్మాలు గుర్తించని ప్రయాణీకులు, ప్రయాణీకుల సౌకర్యాలు తీర్చకుండా రైల్వేవ్యాపారము నడిపే రైల్వే అధికారులూ ఉన్నంతకాలము రైల్వేలు క్రమేణా క్షీణించి "రోడ్ వేస్" అభివృద్ధి చెందడము తథ్యం. ఇప్పుడాపని ఇటు ప్రయాణాలకు అటు సామాన్ల రవాణాకు- జరుగుతున్నది కూడా.

రాకపోకలు

ఆర్థిక, న్యాయశాఖల మంత్రి శ్రీకాసుబ్రహ్మనందరెడ్డి ఏప్రిల్ 12 వ తేదీ సాయంత్రం బయలుదేరి దేవరకదర మీదుగా మహబూబునగరము జిల్లాలోని పేరూరు వెడతారు. అదే రాత్రి తిరిగి వస్తారు.

లఘు పరిశ్రమలు, కుటీరపరిశ్రమలు, ఎక్సైజు శాఖామంత్రిశ్రీకొండా లక్ష్మణ్ ఏప్రిల్ 12 వ తేదీ ఉదయం బయలుదేరి జోగిపేట (మెదక్ జిల్లా), ముసులూర్, నారాయణఖేడ్, హన్మంతరావుపేట, మీర్జాపూర్, జహీరాబాద్, కోహీర్‌లకి వెడతారు. ఏప్రిల్ 13 వ తేదీరాత్రి నగరానికి వస్తారు. శ్రీలక్ష్మణ్ తిరిగి ఏప్రిల్ 14 వ తేదీ మధ్యాహ్నం బయలుదేరి భువనగిరి తాలూకా ఆలేరుకి వెళ్ళి అదే రోజురాత్రి రాజధానికి చేరుకుంటారు.

ప్రణాళికలశాఖామాత్యులు శ్రీపిడతల రంగారెడ్డి ఏప్రిల్ 12 వ తేదీ రాత్రి బయలుదేరి వనపర్తి రోడ్డువెడతారు. ఆయన కర్నూలు, నందికొట్కూరు, గిద్దలూరు, కొమరోలు బ్లాక్, జెస్తవం పేట బ్లాక్, మార్కాపురం తాలూకా, విజయవాడ, పాలకొల్లు సందర్శించి ఏప్రిల్ 21 వతేదీ ఉదయం రాజధానికి తిరిగివస్తారు.

దేశోద్ధారక జీవిత చరిత్ర

తిరిగి పోటీకై అకాడమీ ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 9

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ తిరిగి యీ వేళ "దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుజీవిత చరిత్ర" వ్రాతప్రతులను పోటీకిపంపాల్సిందిగా ప్రకటించింది. ఈ ప్రతులు జులై 15 లోగా అకాడమీ కార్యాలయానికి చేరాలి.

అకాడమీ ఇదివరలో యీ పోటీని ప్రకటించగా వచ్చిన వ్రాత ప్రతులు పనికిరావు, 2 వేల బహుమతిని పొందుటకు అర్హములుగాలేవు కాబట్టి తిరిగి పోటీ ప్రకటింపబడుతున్నట్లు అకాడమీ కార్యదర్శి తెలుపుతున్నారు.

వ్రాతప్రతులు 300 ఫుల్ స్కేప్ పేజీలుండాలి.

ఫరాబాదు- శ్రీశైలం జీపు మార్గం

హైదరాబాదు, ఏప్రిల్ 9

ఫరాదుబాదునుంచి శ్రీశైలంప్రాజెక్టు స్థలానికి జీపు వెళ్ళటానికి అనువుగా మార్గాన్ని నిర్మించటానికి ప్రభుత్వం రు. 2లక్షలఅంచనానుమంజూరుచేసింది.

2 వ మహత్తర వారం
శారదా ప్రొడక్షన్స్ వారి
మాకే అన్యాయం
(వయోజనులకు మాత్రమే)
తా॥ నళినీజయవంత్, అజిత్, లలితాపవర్, అగా, రమ్మో, నిరంజన్ శర్మ.
నిర్మాత, దర్శకత్వం: ధీరూభాయి దేశాయి.
ప్యాలెస్ - హైదరాబాదు.
3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
మరియు లిబర్టీ - నాందేడ్.
తదుపరి మార్పు: గుల్బార్గ్ - ఔరంగాబాద్.
(Trupix) ఆదర్శ్ ఫిలిమ్ ఏజన్సీస్ విడుదల.

6 వ సంయుక్త వారము
మంచి విజ్ఞానదాయకమైన కుటుంబ చిత్రం.
పుష్పా పిక్చర్సు వారి: * పహిలీరాత్ *
తారాగణం: సోహరాబ్ మోడి, లలితాపవార్, సుధేశ్ కుమార్, నంద, రెహమాన్, జీవన్, శీలా కాశ్మీరి, జానీవాకర్.
దర్శకత్వం: పి. ఎల్. సంతోష్. సంగీతం: రవి. నిర్మాతలు: ఏ. ఏ. నడియాద్వాలా.
ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Trupix) —జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

హైద్రాబాద్‌లో 10 రోజులు మాత్రమే.
పద్మశ్రీ వారి
శ్రీవేంకటేశ్వరమహాత్మ్యం
(బాలాజీ)
డైరెక్షన్... పి. పుల్లయ్య బి.ఎ
సాగర్ - హైదరాబాదు సెలెక్ట్ - బొల్లారం
ఆటలు: 2-00, 6-00, మరియు 9-45 గం॥
(Trupix) ఈస్ట్ ఇండియా రిలీజ్.

15 వ సంయుక్త వారము
నవకేతన్స్: # కాలాబజార్
తా॥ దేవానంద్, వహీదారెహమాన్, నందా, విజయానంద్.
లిబర్టీ హైద్రాబాదు.
ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
మరియు శ్రీ ప్రభాత్-నిజామాబాద్.
(Nima) శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
ఈ సంవత్సరమునకు అత్యుత్తమ చిత్రము. ప్రఖ్యాత కవి గాథ.
సింధూ ఫిలిమ్స్ వారి
కవి కాళిదాస్
(హిందీ)
(5 టెక్నికలర్ నృత్యములు సహా.)
తా॥ భారత్‌భూషణ్, నిరూపరాయ్, అనితాగుహ, సప్రూ, సబితాచటర్జీ, సప్రూ, నిరంజన్ శర్మ, సుకుమారి.
కమల్ హైద్రాబాదు. మినర్వా సికింద్రాబాదు
ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥
-: నడుస్తున్న కేంద్రములు :-
19వ వారం ఇండోర్. 12వ వారం నాగపూర్, 12 వ వారం రాజ్‌కోట్

చిత్రనిర్మాత: త్రివేది. దర్శకుడు & సంగీత దర్శకుడు: ఎస్. ఎన్. త్రిపాఠి.
మరియు నటవర్గము: అనితాగుహ
నేడు రెండు థియేటర్లలో అన్నిఆటలకు స్టేజీపై కనుపించెదరు.
(Nima) శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

6 వ సంయుక్త వారం!
దినేష్ ఫిలిమ్స్
సామ్రాట్
పృథ్వీరాజ్ చౌహాన్
(రాణీ సంయుక్తగాథ) (హిందీ)
నటీనటులు: శైరాజ్, అనితాగుహ, ఉల్లాస్, సప్రూ, బి. ఎమ్. వ్యాస్, కేదార్ శర్మ, సుందర్, లీలావాల్ మరియు చాంద్ ఉస్మాని.
రాయల్ హైద్రాబాదు చిత్రా సికింద్రాబాద్,
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
[Trupix] —శ్రీ సిటీ కార్పొరేషన్ రిలీజ్.


నేను సెలవునుంచి తిరిగి వచ్చేసరికి ఆనుపత్రి సర్జికల్ వార్డులో అటెండెంటుగా పనిచేసే అంతోనినా వార్నార్స్కీ యాక్కడా పనుపండలేదు.

తనంతట తాను అడిగి తేనె విడుదల చేశానని, పెద్దలు గారి వూరికి తిరిగివెళ్ళిపోయిందని చెప్పారు. నేను ఆశ్చర్యపడ్డాను కాని నాకేం కొంచమన్నా బాధకలగలేదు.

అంతోనినా పన్నవయసులోనే మాతో పనిచేయటానికొచ్చింది ఎప్పుడూ యెంతో వినయంగా, సౌమ్యదిగా, స్వచ్ఛంగా వుండటంచేత ఆమె త్వరలోనే మా రోసుల అభిమానాన్ని సంపాదించింది.

నాలుగు సంవత్సరాల క్రితం ఆమె పెళ్లి చేసుకుంది. మాకు హఠాత్తుగా తెలిసింది, తిఖోన్ అని మా ఆసుపత్రి డ్రైవర్లలో ఒకతనిని పెళ్ళాడిందని. యుద్ధానికి అతను యుద్ధంలోంచి విడుదలై వచ్చాడు మాదగ్గరికి.

త్వరలోనే వారికో పాపాయి పుట్టాడు. అంతోనినా సుఖంగానే వుంటోందన్నది స్పష్టంగా కనబడుతోంది. మూడు సంవత్సరాలవరకూ బాగానే వెళ్లింది. కాని ఆ తర్వాత..

ఓ రోజున తిఖోన్ ఒక ముసలావిడమీద బండి గుద్దించేశాడు. ఆమెకు తీవ్రమైన గాయాలు తగిలాయి కోర్టు వారు నేరస్థుడిగా నిర్ణయించి జైలుకి పంపారు. అంతోనినా నిశ్శబ్ద సంపుటమైపోయి, హృదయమంతా ఆ చంటి పిల్లవాడికే అర్పించేసింది. కానీ మరో అఘాతం ఆ విడకోసం పొంచి చూస్తోంది.

ఓరోజు సాయంత్రం అంతోనినా యేదోకొన వడానికని దుకాణాని కెళ్ళినప్పుడు, ఆ పిల్లవాడు నదిమొడ్డుకు పరిగెత్తుకుంటూ వెళ్ళాడు. అక్కడ కొన్ని దుంగలు తెప్పలుగా నీటిమీద తేలియాడుతున్నాయి.

దొంగాట ఆడుతూ ఆమూలాల మధ్య పడిపోయాడు. ఆ పిల్లవాడి శవం వాళ్ళకు కనపడ్డది ఐదురోజులు పోయాక.....

తేటగా మంచుపడ్తూన్న ఒక రోజున క్రొత్త సంవత్సరారంభంలో, అంతోనినా అనుపత్రికి తిరిగి వచ్చేసింది.

ఆమెను శ్రద్ధగానే చూశాను. ఆవిడలో మార్పేమీ కలగలేదు. యేమైతేనేం మంచి ఆరోగ్యంగా కనబడింది.

ఆ మరుసటిరోజే అంతోనినా మళ్ళీ తన పూర్వ వృత్తిలో (అదే సమచిత్తతతో, యెప్పటివలెనే రోగుల ఎడ శ్రద్ధాసక్తులు కనబరుస్తూ దర్శనమిచ్చింది. ఐతే ఆవిడలో కొంత క్రొత్తదనం కూడా వున్నది.

ఇదివరకటి పరిచయస్థులు, స్నేహితులు మొత్తంగా అందర్నుంచీ వెడొలగి సంచరించేది. బహుశా ఆడిగే వాటికి జవాబులు చెప్పటం యిష్టం లేకపోవచ్చు, ఇతరులనుంచి సానుభూతి, జాలి ఆమె ఇష్టపడకపోవచ్చు.

ఆవిడ గది నాకు ప్రక్కనే. అప్పుడప్పుడు వెక్కి వెక్కి యేడుస్తున్నట్లు నాకు వినిపించేది. కాని యెవ్వరూ యెప్పుడూ కూడా అంతోనినా కళ్ళనీళ్ళు పెట్టుకోవడం చూడలేదు.

ఆనేక మాసాలు గడిచాయి. ఒకనాడు నిశ్శబ్దంగా మా పొరుగామె వచ్చి తలుపుతట్టి లోనికిప్రవేశించింది.

"నాకు మీ సహాయం నిజంగా అవసరం. ఆదివారంనాడు వచ్చి మీకు శ్రమయిస్తున్నందుకు మన్నిస్తారనుకుంటాను" అందిఆమె. ఆవిడ పెదవులు కంపించాయి, ప్రయత్నంమీద గొంతుకను స్వాధీనంలోకి తెచ్చుకొని యీ చివరి మాటల్ని గొణిగింది- "నాకో బిడ్డను తెచ్చుకోవాలనుంది- శిశు శరణాలయంనుంచి".

ఇది నాకేం ఆశ్చర్యం కలిగించలేదు. పైగా నేను లోలోపల సంతోషించాను.

తర్వాత ఎంటనే, కొన్ని విధాయకమైన వాటిల్లో అంతోనినాకు సహాయపడ్డాము. పిమ్మట బిడ్డను ఎక్కడ కోవటానికి వెళ్తూ శిశు శరణాలయానికి నాభార్యనుకూడా తోడు రమ్మని అడిగింది.

మేంయిద్దరం వెళ్ళాం..... ఎందుచేతనంటే ఆ ఆనందంలో కొంత నాకు కూడా వాటా పాంచాలనిపించింది.....

ఆ నాథ శిశు శరణాలయం నిటు సమీపించగానే "రండి నాతో"అని ఆహ్వానించింది డైరెక్టరు, పొడుగ్గా బాగా పుష్టిగా వున్న దామె, నెరిసిన జుత్తును తల వెనుక ముడివేసింది.

కనీసం చెప్పనీకుండా వచ్చిన చెండంతల్సుల భయంతోపు వేయు మీ పిల్లాండగా అక్కడ యేదో నడుపుకోవాలో ఆవిడ మాకు చెప్పింది. ఎవరో అమ్మ ఎవరో నాన్న తన కోసం యిక్కడకు యివ్వాళ, [illegible] ఉంటారు. వాళ్ళ [illegible] తిక్కలలో ఒకటి, ఎవరి యేమైనా వారి అంతోనినాను అమ్మఅని పిలవండి. అప్పుడు [illegible] నాడు. "అంజీతోనినా" అని మాత్రం మానండి. ఇది తిక్కా?

ఓ. రోజున నేను మా స్నేహితుణ్ణి ఆరోగ్యంగా పుష్టిగా బంతిలావున్న పిల్లాడిని గాలిలోకి మీది కెగరేసి పట్టుకుంటూ ఆడుతోంది- వాడు కేకలేస్తున్నాడు. వద్దు ఆంటీ! వద్దుతోనినా! అని గుండెలకు వొత్తుకుంటూ వాడిని ఆమె మెల్లగా ఆడిగింది.

"కోస్ట్యా చెప్పు. అమ్మ అనవూ?"

"ఆంటీ మమ్మీ! ఆంటీమమ్మీ!"

ఆవిడ ముఖం నల్లగా అయిపోయి వాడిని క్రిందకు దింపేసింది. ఆవిడ పెదవులు అస్పష్టంగా ఏదో మాటల్ని గొణిగాయి.

అప్పుడు నా కావిడబాధ కొంత అర్థమైంది.

ఈ పనివాడేమో అంతోనినాను తనదిగా గ్రహించాడు. కాని ఆమె అంత శాంతశాల్లో, మరణించిన తన బిడ్డడు యింకా మెసల్తూనేవున్నాడు.

ప్రతినిత్యం, అసంఖ్యాకమైన సన్నివేశాలు కొన్ని కొన్ని మాటలు శబ్దాల ద్వారా ఆవిడ హృదయంలో పోయిన వాడు మళ్ళీ లేచి కూర్చున్నాడు, ఈ వున్నవాడిని త్రోసిరాజని.

పోయిన శిశువుతో బ్రతికివున్న పిల్లవాడిని పోలుస్తున్నానే అని ఆమె లోలోపల దహించుకు పోసాగింది. కోస్ట్యా "ఆంటీతోనినా- అని పిలిచినపుడల్లా వాడిచేత అమ్మ అని పిలిపించుకున్న ఒకప్పటి అజ్ఞాత స్త్రీ వ్యక్తి పట్ల ఆమెకు ద్వేషం కలిగేది.

ఓమాటు ఆవిడకున్న భయాలు నాతో చెప్పింది. కోస్ట్యా తండ్రి అర్థాంతరంగా తిరిగొచ్చి పిల్లాడ్ని మన్నవచ్చు లేదా తను అన్నీ వదులుకుని వాడికి మిఠాయిలు ఆటవస్తువులు సమకూర్చి నా పిల్లవాడిని సరిగా పెంచటంలేదని తగవు పెట్టవచ్చు.

ఇతరులు చెప్పినంత మాత్రాన ఆవిడేమి పట్టించుకోదని నేను గ్రహించాను.

కాలక్రమాన అంతా చక్కబడింది. ఆవిడ భయాలు, సందేహాలు క్రమంగా తొలగిపోయాయి; కాని వెనుకటి వాడు ఆమెలోంచి మాయమవలేదు. కాని వీడితో కలగచేసుకునేవాడు కాదు. ఆ చిన్నవాడు యీ పెద్ద ఆవిడ ఒకరి యెడల ఒకరికుండే అనుబంధాన్ని మరింత పెంచుకున్నారు.

కాని అంతలోనే మరొక పరీక్షా సమయం ఆసన్నమయింది. శిశిరంలో ఒకరోజు కోస్ట్యాకు జలుబుచేసి అది న్యూమోనియాలోకి దింపింది. కేసేమో గడ్డుది, ఏమవుతుందో చెప్పలేం అన్నారు.

నిజానికి పిల్లవాడు వాడిపోతున్నాడు వాడితోబాటు అంతోనినా కూడా రోజురోజుకి వాడి ప్రక్కవదలకుండా వుండటంచేత సుష్కించిపోతోంది. గట్టిగా కేక లేసినమీదట ఎప్పుడన్నా ఓగంట రెండు గంటలు నిద్రతీసేది.

తర్వాత ఆగడ్డు రోజు రానే వచ్చింది.

బహుశా పిల్లవాడియొక్క శరీరం రోగాన్నుంచి తట్టుకో గలిగినంత బలమైనది కావటంచేతనో లేక తల్లి తీసుకున్న శ్రద్ధ ఆసామాన్యమైనదవటంచేతనో- యేది ఏమైనా కాని ఆరోజు మాత్రం గడిచింది - డాక్టరు "ఇహ కంగారు పడనవసరంలేదు. పిల్లవాడు బాగవుతాడు" అన్నాడు.

సాయంత్రమప్పుడు నేను వాడ్డులో వెళ్ళాను. కోస్ట్యా నిద్రపోతున్నాడు ఊపిరి గాఢంగా సమానముగా వుంది.

అంతోనినా ప్రక్కవద్ద మోకరిల్లి వుంది. మొఖం చెరగుతో కప్పుబడి వుంది. బుజం వణుకుతోంది. లోపలకి వెళ్లలేక ఎదుచేతో గుమ్మంవద్దే ఆగిపోయాను. నావుద్దేశం వెళ్లి కాస్సేపు విశ్రాంతి తీసుకోమ్మని చెప్పాలని, నేనింకాయేమీ అనకుండానే ఆవిడ తలెత్తి చూసింది-కోస్ట్యాకి తెలివివచ్చింది.

పిల్లవాడి కళ్ళల్లో జీవం తొణికిసలాడింది. అనో రకంగా క్రొత్తగా మమతతో ఆవిడవేపు చూశాడు. అంతోనినా తన ముఖాన్ని దగ్గరగా చేర్చి గొణిగింది:

"కోస్ట్యా నా నాయనా".

చాలా పెద్ద విరామం. తరువాత పిల్లవాడి నోరు కంపించివది. చిరునవ్వు చాయా మాత్రంగా తొంగిచూసింది.

"అమ్మా!" అంటూ గొణిగాడు.

నేను కదలలేకపోయాను, ఎందుచేతనంటే తల్లీ-బిడ్డల సమ్మేళనంతో సంబంధంలేని క్రొత్త లోకాలు నా కు మాశాయి. ఆ తల్లీ బిడ్డల చేతుల్లో ఆరాధ్యమే కాని అంత్యేష్టి చేసేది. ఇదీ సౌఖ్యమంటే, చేరు సుఖం నిత్యం చెప్పాలంటే యిది దానికి వెయ్యిరెట్లు ఎంత ఎక్కువ బాధపెడితే అది అంత ప్రియమైనదవుతుంది, ఎవరికైనానేమి, అతడికైనా ఆమెకైనా.

ఆలాంటి సన్నివేశంలో శోకం కలుగచేసుకోవటం నేరమే అవుతుంది. కాని ఆ సన్నివేశానికి చలించకుండా వుండటం కూడా అసంభవం; అందుచేత గదిలోంచి బయటకు నడిచాను.

ఆ మర్నాడు రమేష్ 6 గంటలకే నిద్రనుంచిలేచి కథ వ్రాద్దామనే ఆశతో మళ్ళీ కలం కాగితం పుచ్చుకొని పునః ప్రారంభించబోయాడు. ఇంతలోనే ఏదో బ్రహ్మాండం బద్దలయినట్లు శ్యాం ప్రత్యక్షమయ్యాడు.

"ఏమిట్రా శ్యాం? ఇంతప్రొద్దున్నే ప్రత్యక్షమయ్యావు? కొంపదేనా?" అనకుండానే

శ్యాం అందుకొని విశేషమని చెప్పుడిగా అంటావేమిట్రా? ఏదీ నీకు తెలిస్తే చెప్పుకో చూద్దాం, పైగా నీ సబ్జక్టు పైకాలజీ కూడా" అంటూ క్వశ్చన్ మార్కు ముఖం పెట్టాడు.

"ఏమిటురా నీ సస్పెన్సు? నీ పూనాసరే పద" అంటూ శ్యాం ననుసరించాడు, రమేష్ తన ఆర్టికిల్ వార్తాకేందుకు కలిసే ఆటంకాలను విమర్శించటూ.

తీరా శ్యాం వాళ్ల ఇంటికి వెళ్లిన తర్వాత తెలిసింది రమేష్‌కు, శ్యాం గాడిని ఎవరో వెళ్లి చూపులు చూట్టానికి వెళ్ళారని.

ఆ మధ్యాహ్నం లోపలగాడి వెళ్ళి చూపులకి "నేనెంగుకు మధ్య పెలక్షన్ కమిటీలో మెంబరులా," అనుకున్నాడు. తీరా పెళ్ల చూపులు వగైరాలన్నీ ముగించుకొని ఇంటికొచ్చేసరికి రాత్రి పన్నెండైంది. ఆరోజు అంతా గడచిపోయింది.

ఆ మర్నాడు అంటే సోమవారం ఇంటి పనులన్నీ ముగించుకొని భోంచేసి ఆఫీసుకు చేరేసరికి 10-30 అయింది. రమేష్ ఆఫీసులో పని చేస్తున్నా, మనస్సంతా కథమీదనే ఉంది. ఆఫీసు పనిలో మునిగి తేలుతూన్న రమేష్ పి. ఎ. గారి గావు కేకకు చచ్చా బ్రాబాబోయ్ "అనుకుంటూ సెమ్మదిగా పిల్లిలా అడుగులో అడుగువేసుకుంటూ పి. ఎ. గారి బల్ల ముందు పచ్చిఆముదం తాగినవాడి ముఖంతో ప్రత్యేక్షమయ్యేసరికి చింత నిప్పులాఉన్న గుడ్లతో ఉరిమి చూస్తూ" ఏమిటయ్యా ఈ గందరగోళం? మనీ మ్యాటర్ అనుకున్నావా చాకలి పద్దు అనుకున్నావా? నిద్దరేం పోవడంలేదు గదా? ఎంత ఆలస్యమయినాసరే మళ్ళా పేబిల్సు తయారు చేయాల్సిందే, ఊ.....ఊ పోవయ్యా అటూంటే అలా అప్పలాచారి పుల్లమందు చప్పరిస్తున్నట్టు చూస్తావేమిటయ్యా? అంటూ పి. ఎ. గారు ఇష్టమొచ్చినట్లు దుమ్మెదులిపి పంపేసరికి రమేష్‌కు దాదాపు కళ్ళ నీళ్ల పర్యంతం జరిగింది.

ఎలాగో నానా అవస్థలూపడి పేబిల్సుఅన్నీ పూర్తిచేసి కాలేజికి చేరుకుచేసరికి మొదటి పీరియడ్ కాస్తా గుటుక్కుమంది. రెండవ పీరియడ్‌లో ఎకనామిక్స్ లెక్చరర్ పటరాజన్ గారు తమ ఉపన్యాసాన్ని డిగ్రీ ఎస్. పి. హైస్కూలు లో చెప్పుకొని పోతున్నారు పక్కవరుసలో ఉన్న రమేష్‌ను లెక్చరర్ పటరాజన్ గారు తమ. ఉపన్యాసానికి నడక ప్రకారానికి ఒక ప్రశ్న అడగటం, ఆ ప్రశ్నకు రమేష్ ఇచ్చిన జవాబుకు క్లాసంతా గొల్లుమనడం ఒకేసారి జరిగింది. రమేష్‌కు అంతమందిలో తలకొట్టేసినంత పనైపోయింది. వెంటనే చతికిలబడుతూ తన మతి మరుపును నిందించుకున్నాడు.

నాలుగో పీరియడ్ పూర్తి అయ్యాక అలా కాలేజీ గాడ్జెట్ వైపు వెళ్ళాడు. ఇంతలోనే రమేష్‌కు కథ సంగతి జ్ఞప్తికొచ్చింది. వెంటనే, కలానికి కాగితానికీ పని కల్పించాలనుకున్నాడు. అంతలోనే దశమగ్రహంలా "హల్లో రమేష్ ఇక్కడేం చేస్తున్నావోయ్ ఒంటరిగా. ఇవ్వేళ" Ten commandments కు లాస్టు డేట్. ఈ ఛాన్స్ పోయిందంటే మళ్ళా చస్తేరాదు. ఊ నడవరావేమూ..." అంటూ నెపోలియన్‌లా పోజిస్తూ తయారయ్యాడు క్లాసుమేట్ రామం.

రామం పట్టు పట్టాడంటే అంత తేలిగ్గా విడిచే ఘటం కాదని తన అనుభవంమీద తెలుసుకున్న రమేష్ "సరే పదరా" అంటూ వెంబడించాడు. తీరా కాల్లీడ్చుకుంటూ హాలు దగ్గరకువెళ్ళేసరికి బుకింగ్ క్లోజ్ కావడం ట్రాజెడీగా ఆ తర్వాత ఫీలయ్యారు.

బుంగ మూతితో వాకిట్లోకి ప్రత్యక్షమయిన భర్తకు స్వాగతం పలుకుతూ "ఏమండోయ్ పక్కింటి సరోజమ్మగారు సెకండు షో సినిమాకు వెడదామని బలవంతం చేస్తున్నారండీ- ఏమంటారు?" అని అడిగింది పర్మిషన్ కోసం ఎదురు చూస్తూ రమ.

"అదేమిటో రమా [illegible] "నేవాళ్లు"అని [illegible] సినిమాకు రమేష్ తెలుగు టెక్నిక్ విషయంలో ట్రాజెడీ అయినా కనీసం తన శ్రీమతిగారి కోర్కె నెరవేర్చే [illegible] పోతున్నందుకు విచారిస్తూ.

అబ్బ మీరనకపోతే. మిమ్మల్ని ఇప్పుడుఅడిగాడబ్బుకాదండీ. డబ్బులు సరోజమ్మగారి దగ్గర బదులు పుచ్చుకున్నాలేండి. సరోజమ్మగారు తన కిష్టమని రమ్మంటే "ఏనో పనుంది రాలేను అన్నారు. పోనీ మీరు రాకూడదూ" అంటూ ప్రతిమాలింది రమ. రమను నిరుత్సాహపరచడం అంత బావుండదని "మంచిదండీ-మరి మనదగ్గర బడ్జెట్టు లోటుగదాండీ" అంటూ భరతనాట్యం పక్కలో చేతులు తిప్పుతూ "ఆ మెరిగా ఉన్నంతసేపు మనకా భయంలేదు లేండి" అంటూ ఆర్థిక మంత్రిలా హామీ ఇచ్చింది రమ.

♦ ♦ ♦ ♦

రమేష్ సినిమా చూస్తున్నాడేగాని మనస్సంతా తనకథమీద సేలగ్నమైంది. సినిమా తెరకు బదులు కాలేజీ మ్యాగజిన్ కళ్ళముందు చెక్కిరిస్తున్నట్లు బాధపడ్డాడు. మూడురోజులనుంచీ కథ విషయంలో తను పడ్డ అవస్థలన్నీ స్మృతి పథంలోకి తెచ్చుకొని సెమరవేసుకుంటూన్న రమేష్‌కు నెత్తిమీద తగిలినపెం చేతిపోటుకుగాని సినిమా అయిపోయినట్టు తెలీదు. ఇంటికొచ్చి తలపులుతీసి గడపలో కాలుపెట్టేసరికి గాలి హోరుమంటూ గదిలోకి దూరి టేబిల్ మీద ఉన్న కాగితానికి చక్కలిగింతలుపెట్టి రెప రెపలాడించడం వెంటనే గోడనున్న గడియారం ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేస్తూ గుండెల్లో పిడుగుపడ్డట్టు రెండు గంటలుకొట్టి ఊరుకుంది.

"మార్కండేయ"

ప్రణాళిక ప్రగతికి ఆగ్నేయ రైల్వే తోడ్పాటు

శ్రీ జి. పి. షా హానీ

(జనరల్ మేనేజరు, ఆగ్నేయ రైల్వే)

1960 ఏప్రిల్ నెలతో ద్వితీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరం ప్రారంభమైనది. ఆగ్నేయ రైల్వే దేశంలోని ఉక్కు ఫ్యాక్టరీలుగల ప్రాంతంలో విస్తరించబడి వున్నందున సైసర్గికంగా దానికి ఎంతో ప్రాముఖ్యం వున్నది. భారత రైలు మార్గాల మొత్తం పొడవులో ఆగ్నేయ రైల్వే పొడవు ఏ పథకంలో అయినప్పటికీ, సరుకుల రవాణా మొత్తంలో దాదాపు సగం వంతు చేరవేయడానికి యీ రైల్వే సిద్ధం కావాలని ఆదేశించడం జరిగింది. ఆకారణంగా ద్వితీయ ప్రణాళికలో రైల్వేలకు కేటాయించిన 1125 కోట్ల రూపాయలలో 5వ వంతు ఆగ్నేయ రైల్వేలకు కేటాయించారు.

ఆగ్నేయ రైల్వే ద్వితీయ ప్రణాళిక దేశంలోని ఆగ్నేయ ప్రాంతంలోని పారిశ్రామిక పురోభివృద్ధి కృషితో ముఖ్యంగా ఉక్కు పరిశ్రమాభివృద్ధి కృషితో సన్నిహిత సంబంధం కలిగివున్నది. జంషెడ్పూర్‌లోనూ బుర్నపూరులోనూ గల ప్రైవేటు ఉక్కు ఫ్యాక్టరీలు ఉత్పత్తులను రెట్టింపుచేసి 3 మిలియను టన్నుల ఉక్కును తయారు చేయడానికి అభివృద్ధి పథకాలను అమలు పరుస్తున్నాయి. ప్రభుత్వ రంగంలో రూర్కేలా, భిలాయ్, దుర్గాపూర్‌లలోగల ఉక్కు ఫ్యాక్టరీలు ఉత్పత్తిని ప్రారంభించాయి. ఆ ఫ్యాక్టరీలు ఉత్పత్తిలో పాలీనా 10 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయగలవు. నాగపూర్, రూర్కేలా, భిలాయ్‌ల యొక్క రవాణా అవసరాలను, దుర్గాపూర్, దుర్గాపూర్‌లలోని ఫ్యాక్టరీల కవసరమైన ముడి సరుకుల రవాణాను ఆగ్నేయ రైల్వే నిర్వహించవలసివున్నది. అవిగాక ఈ ప్రాంతంలోని సిమెంటు అల్యూమినియం, రసాయనిక ఎరువులు భారీ యంత్రాలు, కాగితం, పంచదార ఫ్యాక్టరీల రవాణా అవసరాలనుకూడ యీ రైల్వే తీర్చవలసివున్నది. లోగడ కన్న పరిశ్రమలను విస్తరింప జేయడంతోపాటు ఉక్కు ఫ్యాక్టరీలవద్ద అనేక కొత్త పరిశ్రమలు నెలకొల్పబడుతున్నాయి. పంగాల్ - నీహాటు, టాల్చెర్ లలోకొత్త ఉత్పత్తి పెంపొందుతున్నది. ద్వితీయ ప్రణాళికా కాలం ఆఖరుకు యీ పరిశ్రమల విస్తరణ పూర్తి కావడంతో ఆగ్నేయ రైల్వే రోజుకు సగటున 6000 వేగనుల సరుకును రవాణా చేయవలసి రాగలదు.

ప్రణాళికా లక్ష్యాలు

రవాణా అవసరాల పెరుగుదల దృష్ట్యా ఆగ్నేయ రైల్వే 580 మైళ్ళ పొడవున జంట మార్గం నిర్మించడానికి 325 మైళ్ళ కొత్త మార్గాన్ని నిర్మించడానికి ఆగ్నేయ రైల్వే తలపెట్టింది. ఉక్కు ఫ్యాక్టరీలకు ఖనిజాల సరవాణా చేయవలసి వున్నందున ఆ ప్రాంతంలో 350 మైళ్ళ పొడవున విద్యుచ్ఛక్తి మార్గం నిర్మించడానికి తలపెట్టబడింది. కొత్తగా అనేక క్యాసింగు స్టేషన్లు నెలకొల్పబడ్డాయి. ప్రస్తుతం వున్న రైల్వే యార్డులు పునర్నిర్మించబడుతున్నాయి. పర్యాటకుల సౌకర్యాలు ఎక్కువ చేయబడుతున్నాయి. విద్యుచ్ఛక్తి రైళ్లు నడపడానికి ఏర్పాటు పూర్తి అయ్యేవరకూ డీజిల్ రైళ్ళను నడుపుతున్నారు. సరుకుల రైళ్ళ సగటు వేగాన్ని ఎక్కువ చేయడానికి బిలాస్‌పూర్ జిల్లాలో 1959 జనవరి నుంచి "గోల్డెన్ యారో" సర్వీసు ప్రారంభించబడింది. అంతకు ముందు 30 గంటలు తీసుకునే ప్రయాణం ఇప్పుడు 9 గంటలలో పూర్తవుతున్నది.

అభివృద్ధి పథకం

ఉక్కు ఫ్యాక్టరీల ప్రాంతంలో కొత్త రైలు మార్గాల నిర్మాణం పూర్తయింది. నాగపూర్-నాగపూరు ప్రధాన మార్గంలో జంట మార్గం నిర్మాణం నుకునింది. మాస్టలింగు యార్డుల పునర్నిర్మాణం, కొత్తవాటి నిర్మాణము కొనసాగుతున్నది. ఖర్గపూరులోని రైల్వే వర్క్‌షాపు అభివృద్ధి చేయబడింది. ఈ కృషిఫలితంగా 1955-56 లో రోజుకు సగటున 3853 వేగనులు రవాణా కాగా 1959 లో 4795 వేగనులు, 1960 ఫిబ్రవరి ఆఖరువాటికి 5487 వేగనులు ప్రతిరోజూ రవాణా చేయబడుతున్నాయి. ఉక్కు ఫ్యాక్టరీల నిమిత్తం 1955-56 లో రోజుకు 488 వేగనులు రవాణా కాగా, 1959 60 లో రోజుకు 1025 వేగనులు రవాణా అవుతున్నాయి.

కొత్త రైలు మార్గాలు

ద్వితీయ ప్రణాళికా కాలంలో 1960 ఫిబ్రవరివరకూ ఆగ్నేయ రైల్వేలో వాలుగు క్రొత్త బ్రాంచి మార్గాలు 7 తెరవబడ్డాయి. వాటి మొత్తంపొడవు 107 మైళ్లు. చంద్రపురా-మారి రైలు మార్గం 1958నవంబరులో ప్రారంభించబడింది. బొండముండా-దుమార్ 42 మై. బారాబిల్-సాంపోష్‌గార్జి-5.8 మైళ్ళు రైలు మార్గాల నిర్మాణం పూర్తయింది. సంబల్‌పూర్, టిటిలాగర్ రైలు మార్గం నిర్మాణం ప్రారంభమైనది. మరొక ఆరు మార్గాల నిర్మాణం విషయంలో సర్వేలు ప్రారంభింపబడ్డాయి. 1960 ఫిబ్రవరి నాటికి రూర్కేలా-దుర్గు జంట మార్గం-282 మైళ్ళు-నిర్మాణం పూర్తయి అందులో 282 మైళ్ళ మార్గం సరకుల రైళ్ళకు తెరవబడింది. రాజ ఖరస్వాన్-బారాజమ్‌దా-61 మైళ్లు-మనోహర్‌పూర్-రూర్కేలా-25.2 మైళ్లు-జంట మార్గాల నిర్మాణం పూర్తయింది. విజయనగరం-గోపాలపట్నం- 33.6 మైళ్లు- మార్గం, దుర్గ-కాంప్టీ-69.5 మైళ్లు-,అనుపూర్ కట్ని-63 మైళ్లు-జంట మార్గాల నిర్మాణం నిర్వహించబడుతున్నది.

ఇతర నిర్మాణాలు

రైలు పట్టాలు, స్లీపర్ల పునరుద్ధరణ కృషి కూడ సమర్థవంతంగా కొనసాగుతున్నది. 1960 ఫిబ్రవరి నాటికి 274 మైళ్ళ పొడవున బ్రాడుగేజి రైలు పట్టాల పునరుద్ధరణ, అనేక వంతెనల పునర్నిర్మాణం కొనసాగాయి.

అదనపు రవాణా అవసరాల దృష్ట్యా విద్యుచ్ఛక్తి యూనిట్లనూ, రైలు పెట్టెల ఉత్పత్తి యూనిట్లనూ ఎక్కువ చేయడం జరిగింది. వర్క్‌షాపుల ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడ పెంపొందించారు.

ఖరగపూరులోని రైలు షాపులో 1955-56 లో నెలకు సగటున 32.41 ఇంజన్లు ఉత్పత్తి కాగా, క్రిందటి ఫిబ్రవరిలో 34.55 పెరిగాయి.

పయాణీకులు

ఆగ్నేయ రైల్వేలో సరుకుల రవాణా కాగా ఎక్కువగా వుండడమే కాక ప్రయాణీకుల సంఖ్యకూడ పెరిగింది. ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించడం నిమిత్తం ద్వితీయ ప్రణాళికలో కేటాయించిన 2 కోట్ల రూపాయలు పూర్తిగా వినియోగించబడుతాయి. 15 విశ్రాంతి మందిరాలు, 19 ప్లాటుఫారాలు, ఆరు స్నానాల గదులు, రెండు ఫలహారశాలలు నిర్మాణం 1961 ఫిబ్రవరినాటికిపూర్తయింది ఈ రైల్వేలో పని పెరిగినందున ఆదనపు సిబ్బందినిమించుకున్నారు. ద్వితీయ ప్రణాళిక ప్రారంభంలో ఆగ్నేయ రైల్వేలోని సిబ్బంది మొత్తం సంఖ్య 1,10,000 కాగా 1959 డిసెంబరు నాటికి ఆ సంఖ్య 1,26,000 కు పెరిగింది. సిబ్బందికి వసతి సౌకర్యాలకూ సంక్షేమానికి ప్రణాళికా కాలంలో నాలుగు క్రొత్త బ్రాంచి మార్గాలు 7 కోట్ల రూపాయలు కేటాయించారు.

విదేశములలో రామాయణము

శ్రీ ముక్కామల రాధాకృష్ణశర్మ

భారతీయ సంస్కృతికి ప్రధానాయినైన రామాయణము విదేశ జీవనమునందు సయితమత్యున్నత స్థానమలంకరించినదని ఆయా దేశముల పారస్వత శిల్పములు చాటుచున్నవి. ఈ విషయమును విపులీకరించుటయే యీ వ్యాసముఖ్యోద్దేశము.

జావా, బాలీ ద్వీపములగును, అన్నాము, చంపా, కాంభోజ, సయాము రాజ్యములలోను, టిబెట్ చైనా దేశములందును రామాయణ ప్రభావము మిక్కిలిగ కన్పట్టుచున్నది. కొన్నిచోట్ల యీ రామాయణము వాల్మీకి ననుసరించినట్లును మరికొన్నిచోట్ల వాల్మీకేతర రామాయణముల ననుసరించినట్లును తెలియుచున్నది. మొత్తముమీద విదేశములందలి రామాయణ చిత్రీకరణలో ఆయా దేశముల ప్రత్యేకత ప్రతిబింబించుచున్నది.

క్రీ. శ. 9 వ శతాబ్దమునకు చెందిన జావాయందలి ప్రాంబనమునందున్న ఆభాసశిల్పములలో రామాయణగాథలు కలవు. అట్లే తూర్పుజావాలో పవతరమున రామాయణ శిల్పములున్నవి. ఇవి క్రీ. శ. 14వ శతాబ్దమునకుచెందినయండవచ్చును. జావా శిల్పము లా దేశపు కవిభావ, బాలిరామాయణ గాథల ననుసరించినను భారతీయ రామాయణమును కొంతపోలియున్నవి. జావా శిల్ప సాహిత్యములందలి రామాయణము వాల్మీకి రామాయణమునుమీద ఆధారపడక వాల్మీకేతర రామాయణములపై ఆధారపడినవని డాక్టరు స్టట్టరుహైమ్ అభిప్రాయము.

అన్నాము చారిత్రక గాథలలో "రాక్షసరాజు" అనుకథ కలదు. ఇది అనేక విధముల రామాయణ కథను పోలియున్నది. కొద్ది భేదములు మాత్రము కలవు. సీతారాములకాపేర్లు లేవు. కాని దశరథ, దశకంఠులకాపేరులు మాత్రము ఆదేశ భాషలలో నొసగు పదములు వాడబడినవి. "రాక్షస రాజు" కథ క్లుప్తముగానిది: దశరథుని పాలనాధ్యక్షుడు దక్షిణమునన్న ఒక రాజ్యాధిపతియగు దశానుడు సీత సౌందర్యమునకు ముగ్ధుడై ఆమెను తస్కరించి కొనిపోవును. రాముడు శాంతసేన పాయమున సముద్రముపై వారధిగట్టి, శత్రురాజ్యముపై దండెత్తి సీతను విడిపించును. ఈ విషయమును వివరించు చివరిప్రతి క్రీ. శ. 18 వ శతాబ్దమునకు చెందియుండవచ్చును. ఈ గాథ చంపాదేశమున జరిగినట్లును, దీని పాములు ఆదేశ దశరథుడగు జో-టాన్-టిన్ రాజ్యప్రజల తరములవారని, అన్నాము గాథాకర్త తెల్పుచున్నాడు. ప్రొఫెసర్ హ్యూబర్ తక్షణ పూర్వపు చాముల జాతీయేతిహాసమాగానుండి యుండవలెనని అభిప్రాయ పడుచున్నారు. చంపా దేశీయుల ప్రాచీన సంస్కృతిపై రామాయణ ప్రభావము కలదనుటకు బలమైన నిదర్శనము లగపడుచున్నవి. చంపాదేశమునందలి సంస్కృత శాసనములలో కొన్నిటియందు వాల్మీకి ప్రశస్తి, రామాయణ గాథాప్రసక్తి కానవచును. క్రీ. శ. 653-679 లో చంపా రాజ్యమునందలి త్రా-కుస్ ఏలిన ప్రకాశధర్మ మహారాజు (ఇతనికి భిక్షాంతపర్మ అను మరొక పేరు కలదు) వాల్మీకి దేవాలయము నొకదానిని పునరుద్ధరించినట్లొక శాసనము చెప్పుచున్నది:

యస్య శోకాత్ సముత్పన్నం శ్లోకం
బ్రహ్మర్షి పూ(జతి)
విష్ణోః పుంసః పురాణస్య మానుష
స్యాత్మా రూపిణః।
.....తకం కృత్స్నం కృతం
యేన నాభిషేచనం
కవే రాద్యస్యమహర్షేర్ వాల్మీకేశురివా
పూజాస్థానం పునస్తస్యకృత్.....
ప్రకాశధర్మ నృపతిః సర్వారిగణ
సూదనః
విద్యాశక్తి క్షమాలక్ష్మీ కీర్తిధైర్య
(గుణాన్వితః
జయత్యేష జగత్కాంత శ్శార దేంతరితే
(8 పా)

మరియు "శ్లోకం బ్రహ్మర్షి పూజతి" అనుటవలన బాలకాండలో బ్రహ్మ వాల్మీకియొద్దకు పోయినట్లు చెప్పబడిన విషయము చంపాదేశములో క్రీ. శ. 7 వ శతాబ్దమునకే ప్రచారములో నున్నట్లు నిశదమగుచున్నది. క్రీ. శ. 658 నాటి శాసనములో ప్రకాశధర్మ డిట్లు వర్ణింపబడియున్నాడు:

దశరథ నృప జోయం రామ
-ఇత్యాశయాయం।
శ్రయతి విధి పరోగా శ్రీహరో
యుక్తగుణః॥

సంపూర్ణ భారతీయ రామాయణముల సాన్నిహిత్యమును నిరూపించు మరియొక శాసనముకలదు. ఇందు ప్రకాశధర్మము కుమార ఏకాక్ష పింగళుని కూర్చి ఇట్లు చెప్పబడియున్నది. కుమారుడు కాష్ట్రతమునాచరింప పార్వతీ పరమేశ్వరులాతనికి సాక్షాత్కరించిరి. అంత కుమారుడు దేవిని వామ నయనమున వీక్షించెను. ఆ దోషమున నాతడేకాక్షుడయ్యెను. ఇక్కడ చంపాశాసన శ్లోకముల రామాయణ శ్లోకములతో పోల్చిచూచుట సందర్భోచితము:

చంపా శాసన శ్లోకములు:
మహేశ్వర సఖస్యేదం కుబేరస్య
ధనాకరం।
ప్రకాశ ధర్మ నృపతిః పూజాస్థానమ
కల్పయత్॥
ఏకాక్షపింగ శే త్యేష దేవ్యా దర్శన
దూషితః।
సంవర్ధ యత్వీశధనం పాయాచ్చాపి
తతస్సదా॥

రామాయణము, ఉత్తరకాండ:
దేవ్యా దగ్ధం ప్రభావేన యచ్చ
సర్వంత దేకక్షణం।
పైంగల్యం యదవాప్తంహి దేవ్యా
రూప నిరీక్షణాత్॥
ఏకాక్ష పింగళేత్యేవ నామస్థాస్యతి
శాశ్వతం।
ఏవంతేన సభిత్వంచ ప్రాప్యామజ్ఞాం
చ శంకరాత్

ప్రకాశధర్మని శాసనములు, చంపా రామాయణ ఆద్యంతములు క్రీ. శ. 7వ శతాబ్దమునకే వాల్మీకి రామాయణము చంపాదేశములో ప్రసిద్ధికెక్కినదని చాటుచున్నవి.

చంపాదేశ సరిహద్దు రాజ్యమైన కాంభోజపు లలితకళల్లో రామాయణ ప్రతిబింబములు విశేషముగ కనపడుచున్నవి. క్రీ. శ. 600 నాటి శాసన మొకటి శ్రీ సోమశర్మయను బ్రాహ్మణుడు రామాయణ భారతేతిహాసములను పురాణములనొక దేవాలయమున కర్పించి వాటి పఠనమునకేర్పాట్లు చేసినట్లుతెల్పుచున్నది. ఫ్నామ్-పెన్ లోని మ్యూసీ ఖ్మేర్ లోని తైలవర్ణ చిత్రపటములలో కాంభోజ రామాయణ గాథలనేకములు కలవు. ఇందు పెక్కు బాలకాండలోనివి. జనకుడు సీతను కనుగొనుట రాముడు శివుని విల్లును విరుచుట, పరశురామ గర్వభంగము, రాముడు కళ్యాణానంతరము అయోధ్యకు మరలుట మొదలగు సంఘటనలు చిత్రింపబడియున్నవి. ఇచట ఉత్తరకాండలోని రామ లవకుశ యుద్ధము సైతము కలదు. రామలవకుశయుద్ధము టెన్ మూలాశిల్పములందుగూడ చెక్కబడియున్నవి. మరియు నిచట యుద్ధకాండనుండి పెక్కు విషయములు శిల్పమున చూపబడినవి. అంఖోర్ వాట్ నందలి ఆభాస శిల్పములనేకములు రామాయణ గాథలను చిత్రించినవి. ఇందు ముఖ్యమైన గాథలు సీతాస్వయంవరము, వాలిసుగ్రీవుల పోరాటము, వాలివధ, వాలి సతీవిలాపము, హనుమంతుడు సీతనుదర్శించుట, రామ విభీషణ, సఖ్యము, జానకీ ప్రాతివ్రత్య పరీక్ష. కాంభోజ రాజుల గొలిచిన బ్రాహ్మణవంశజులలోనొకడగు వీంద్ర పండితుడు (క్రీ. శ. 10 వ శతాబ్దము) వ్యాకరణ, మత, రాజకీయ శాస్త్రములందే మేటిగాక రామాయణ మహాభారతేతిహాసముల వ్యాఖ్యానకర్తగ కూడ చెప్పబడియున్నాడు.

సయామునుండి కొనితేబడి నేడు హనాయ్ లోని మ్యూజియమ్ ఆఫ్ ది ఫ్రెంచి స్కూల్ ఆఫ్ ఓరియంటల్ లెర్నింగ్ లోనున్న సయామీస్ రామాయణవీరుల చిత్రములుగల 27 మాస్కులు ఆదేశ జీవనమునకును రామాయణమునకును గల సంబంధమును వ్యక్తపరచుచున్నవి.

క్రీ. శ. 700-900 కు చెందిన టిబెట్ నందలి రామాయణ శిల్పములు చైనీస్ టర్కీస్థాన్ గాథల ననుసరించియున్నను భారతీయ రామాయణచ్ఛాయలు కనపడుచున్నవి. రామాయణ గాథలను, టిబెట్, టర్కీస్థాన్ ద్వారా లేక తన సేపాలుతో క్రీ. శ. 7. 8 శతాబ్దములలో సన్నిహిత సంబంధములు కలిగియున్నప్పుడు ఆ దేశము నుండియో గ్రహించి యుండవలెను.

చైనాయందు దశరథ జాతకము రెండు రకములగ ప్రచారంలోనున్నది. ఈ జాతక మూలమునకు రామాయణమునకు కొన్ని భేదములున్నవి. ఇందు మొదట రాముడు-సీత అన్నా-చెల్లెలు, చివర భార్యాభర్తలు. రావణుడు, లంక గురించి ప్రసక్తి లేదు. మొదటి చైనాజాతకము క్రీ. శ. 472 కు చెందినది. ఇది చాలవరకు దశరథ జాతక మూలమును పోలియున్నది. ఇందు సీతాపహరణము, లంకపై దండయాత్రనుగూర్చిన విషయములు లేవు. కథ అంతయు నిరువురు సోదరులగ్రామునకేగుట. తిరిగి రాజ్యమునకువచ్చుట మాత్రమే. రెండవ చైనాజాతకము ఇంకను ప్రాచీనమైనది. క్రీ. శ. 220-80 ప్రాంతములో సోగ్డియానాచే చీనా భాషలోనికి తర్జుమా గావింపబడినది. ఇందలి పాత్రలను రామాయణమునందలి పేర్లు వాడబడున్నను, సాదృశ్యము ననుసరించి వీనిని పోల్చుకొనవచ్చును. సీతారాములు అరణ్యమునకుపోవుట, సీతను రావణుడు తస్కరించుట జటాయువు రావణుని అడ్డగించుట, వాలి సుగ్రీవుల విరోధము, లంకకు వానరులు వారధిని కట్టుట సీత పాతివ్రత్యపరీక్షయందు నెగ్గుట మున్నగు సంఘటనలీ జాతకమందు కలవు. కాని రామాయణమునకు ఈ చైనా జాతకమునకు భేదములు కలవు. ఇందు రాముడు సవతి తల్లికితండ్రియొసగిన వాక్యపరిపాలనమునకుగాక, స్వాభిమతముగ అరణ్యమున కేగును. అయోధ్య పరిసరరాజ్యాధిపతియగు రాముని మామ తన మేనల్లుని రాజ్యము నుండి వెడలగొట్టవలెనని పన్నాగము పన్నును. మొదట మామ నెదిర్చి పోరవలెనని తలచినను, కడకు భీతినొంది రాముడు పలాయనుడగును. రాముడు చివరకు తిరిగి వచ్చునప్పటికి అతనిమామ చనిపోవును. రాముడెట్టి ఆటంకములును లేక రాజ్యపాలన మొనరించును. అట్లే వాలి, సుగ్రీవుని మామ. రాముడు బోధిసత్త్వుడు, వాలిని వధించుడు. రాముడు సుగ్రీవుని సహాయమునకువచ్చుట చూచి వాలి పారిపోవును. ఈ జాతకమున ఉత్తరకాండ ప్రసక్తి అసలులేదు.

వాతవలయములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

10-4-1960 ఆదివారము నుంచి 16-4-1960 శనివారము వరకు గ్రహగతి: సింహములో 12 నుంచి రాహువు-కన్యలో 12వరకు రాహువు-ధనుస్సులో గురు, శనులు - కుంభములో కుజుడు 10 వరకు బుధుడు 12 నుంచి కేతువు- మీనములో శుక్రుడు 11 నుంచి బుధుడు 12 వరకు కేతువు 13 వరకు రవి-మేషములో 13 నుంచి రవి- కన్యా, తులా, వృశ్చిక, ధనుస్సులలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. విశ్వర్యప్రదమైన కాలము. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. సంతానక్లేశమున్ను ఒనగూడుతుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని కుటుంబపీడతప్పదు. 10 వరకు సంతోషము 11నుంచి అనారోగ్యము 12 వరకు క్లేశము 12 నుంచి హాని 13 వరకు వ్యయము 13 నుంచి చలనము 10, 11, 12, 13 తేదీలు మంచివి. అశ్విని - ప్రాణమిత్ర వైషమ్యము. 10 బంధుదర్శనము ధనవ్యవహారములో ఆలోచన ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్త్రప్రాప్తి 14 బంధుదర్శనము మృగమధుర పదార్థ భక్షణము 15 ఇష్టమిత్రగోష్ఠి ప్రియ వస్త్రధారణ. భరణి- ధనవిషయమై ప్రయత్నము. 10 బంధుదర్శనము ధనవిషయమైప్రయత్నము. 11 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష 15 బంధుదర్శనము జ్యోతిష విద్యా ప్రసంగము, ఇష్టమిత్రగోష్ఠి వినోదక్రీడాసక్తి. కృత్తిక - రాజకీయ వ్యవహార జయము 11 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి, సాహసకార్యాచరణము 15 బంధుదర్శనము నాట్యదర్శనము.

వృషభం:

కృత్తిక 2,3, 4 పాదములు,
రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. కాని ధననష్టము, దుఃఖము, హాని సంప్రాప్తమవుతవి. 10 వరకు శత్రుభయము 11 నుంచి ఇనుమడించిన సంతోషము. 12 వరకు సుఖము 12 నుంచి కలహము 13 వరకు ఆరోగ్యము 13 నుంచి వ్యయము. 12, 13, 14, 15 తేదీలు మంచివి. రోహిణి - రాజకీయ వ్యవహార జయము. 11 బంధుదర్శనము పుణ్యకార్యాచరణ. 12 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము. 16 ఇష్టమిత్రగోష్ఠి శేళీవిలాసము. మృగశిర-మిత్రజన సహాయము. 12 బంధుదర్శనము కృషి విషయమై ఆలోచన ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 16 బంధుదర్శనము అన్యస్థల నివాసము.

మిధునం:

మృగశిర 3, 4 పాదములు,
ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. కాని విసువని వ్యయము, దండుగలు, కలహము, అవమానము సంప్రాప్తమవుతవి. 10 వరకు విఘ్నములు 11 నుంచి శత్రుభయము 12 వరకు ఉపద్రవము 12 నుంచి సౌఖ్యము 13 వరకు జయము 13 నుంచి ఇనుమడించిన ఆరోగ్యము. 14, 15, 16 తేదీలు మంచివి. ఆర్ద్ర-స్వాధికారాభివృద్ధి 12 బంధుదర్శనము, అధిక వ్యయము. 13 ఇష్టమిత్రగోష్ఠి చోరభీతి. పునర్వసు-పరిస్థితులుమారుట 13 బంధుదర్శనము పుణ్యకార్యాచరణ ఇష్టమిత్రగోష్ఠి కలసి వచ్చిన పని చేసుట.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము,
పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. స్త్రీలాభము ఒనగూడుతుంది. కాని దుఃఖము, భీతి కలహము సంప్రాప్తమవుతవి. 10 వరకు సంతోషము 11 నుంచి విఘ్నములు 12 వరకు ఇనుమడించిన సౌఖ్యము 12 నుంచి హాని 13 వరకు దరిద్రదశ 13 మంచి జయము. 10, 11, 16 తేదీలు మంచివి. పుష్యమి - ఆకస్మిక ధన వ్యయము 13 బంధుదర్శనము శరీర శ్రమ. 14 ఇష్టమిత్రగోష్ఠి, చోరభీతి. ఆశ్లేష- ఆత్మబంధువైమత్యము 10 ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్యప్రయత్నము. 14 బంధుదర్శనము దూరవార్తాశ్రవణము ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీవివాద.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. కాని కలహము, పీడ, భీతి సంప్రాప్తమవుతవి. 10 వరకు వ్యసనము 11 నుంచి సంతోషము 12 వరకు ఇనుమడించిన కలహము, హాని - 12 నుంచి ముప్పిరిగొన్నభీతి 13 వరకు అనారోగ్యము 13 నుంచి దరిద్రదశ. 12, 13 తేదీలు మంచివి. మఘ-యత్నీకృత కార్యాలాభము 10బంధుదర్శనము, ధననిక్కచ్చి ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము, 14 బంధుదర్శనము, నీటికి సంబంధించిన వస్తులాభము 15 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. పుబ్బ - భూసంబంధ వ్యవహారములందు ఆలసట. 10 బంధుదర్శనము, రాజవార్తా ప్రసంగములు. 11 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము 15 బంధుదర్శనము విద్వద్గోష్ఠి ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్రధారణ. ఉత్తర-నూతన వ్యాపార ప్రయత్నము. 11 బంధుదర్శనము పుణ్యకార్యాచరణ ఇష్టమిత్రగోష్ఠి కామచింత 15 బంధుదర్శనము వర్తకజన స్నేహము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,
హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము సుఖముతో ప్రారంభమై ఆనారోగ్యముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము కాని క్లేశము, విసువని వ్యయము ఇనుమడించిన ఆనారోగ్యము సంప్రాప్తమవుతవి 10 వరకు ఆభరణప్రాప్తి 11 నుంచి వ్యసనము 12 వరకు ఇనుమడించిన భీతి. 12నుంచి హాని,ఇష్టమిత్రసంతోషం. 14, 15 తేదీలు మంచివి. హస్త-ఆకస్మిక రాజసన్మానము. 11 బంధుదర్శనము సుఖభోజనము 12 ఇష్టమిత్రగోష్ఠి, మధురపదార్థ భక్షణము. 16 ఇష్టమిత్రగోష్ఠి, సంచారము. చిత్త-సంగీత సాహిత్యాది కళలయందు అభిరుచి 12 బంధుదర్శనము, అధికవ్యయం ఇష్టమిత్రగోష్ఠి, శుచిమైన వస్త్రధారణ. 16 బంధుదర్శనము, మతి మరుపు.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి,
విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. కాని హాని, ఆపద, క్లేశము, వైకల్యము సంప్రాప్తమవుతవి. 10 వరకు దరిద్రదశ 11 నుంచి ఆభరణ ప్రాప్తి 12 వరకు సంతోషము 12 నుంచి లాభము 13 వరకు శత్రునాశము 13 నుంచి ఆనారోగ్యము 16 వ తేదీ మంచిది. స్వాతి-సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి 12 బంధుదర్శనము, అమితాహార భక్షణము, 13 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము. విశాఖ-ప్రయత్నముతో కార్యసాధనము 13 బంధుదర్శనము, భోజనమువలన నీరసము ఇష్టమిత్రగోష్ఠి, మత్తు.

వృశ్చికం:

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని హాని, శత్రుభీతి సంప్రాప్తమవుతవి. 10 వరకు శుభము 11 నుంచి దరిద్రదశ 12 వరకు ఇనుమడించిన లాభము-క్లేశము 12 నుంచి విరోధము-రెట్టింపు హాని 13 వరకు చిత్త చాంచల్యము 13 నుంచి శత్రు నాశము. అనూరాధ-అకారణ శత్రుత్వము. 13 బంధుదర్శనము, పుణ్యకథాశ్రవణము 14 ఇష్టమిత్రగోష్ఠి, విచిత్ర వస్తు సందర్శనము. జ్యేష్ఠ-విచిత్ర వస్తులాభము 10 ఇష్టమిత్రగోష్ఠి, వింత వార్తలను వినుట 14 బంధుదర్శనము, సత్కథాశ్రవణము ఇష్టమిత్రగోష్ఠి, మంద వ్యవహారములు.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. శుభప్రదమైన కాలము, లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఆపద, తిప్పట సంప్రాప్తమవుతవి 10 వరకు వ్యయము 11 నుంచి ఇనుమడించిన శుభము, 12 వరకు విరోధము, హాని 12 నుంచి సంతాపము-సుఖము 13 వరకు లాభము 13 నుంచి చిత్త చాంచల్యము, 10, 11 తేదీలు మంచివి. మూల-రాజకీయ వ్యవహార భీతి. 10 బంధుదర్శనము, ధన ప్రాప్తి ఇష్టమిత్రగోష్ఠి, కార్య వైకల్యము, 14 బంధుదర్శనము, ప్రయాణము. 15 ఇష్టమిత్రగోష్ఠి, నిర్మల మనస్సు. పూర్వాషాఢ-రాజకీయ వ్యవహారాటంకము, 10 బంధుదర్శనము, ధనలబ్ధి, 11 ఇష్టమిత్రగోష్ఠి, తొందర పనులు. 15 బంధుదర్శనము క్రయ విక్రయ నైపుణ్యము. ఇష్టమిత్రగోష్ఠి, శేళీలోలత్వము. ఉత్తరాషాఢ- కాటకాది చిత్రవిచిత్రములయందు ఆసక్తి. 11 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ సౌఖ్యము. 15 బంధుదర్శనము, స్వేచ్ఛా విహారము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు,
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. కాని శోకము, విడువని వ్యయము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 10 వరకు లాభము 11 నుంచి ద్విగుణీకృత వ్యయము 12 వరకు ఇనుమడించిన సుఖము, సంతాపము 12 నుంచి అపవాదములు. 13 వరకు సంపద 13 నుంచి లాఘవము. 12, 13 తేదీలు మంచివి. శ్రవణం - యత్నకార్యదీక్ష 11 బంధుదర్శనము రాజజనసల్లాపము. 12 ఇష్టమిత్రగోష్ఠి, ధనలాభము. 16 ఇష్టమిత్రగోష్ఠి, శుభవార్తలను వినుట. ధనిష్ఠ-యత్నీకృత కార్యసాధనము 12 బంధుదర్శనము, తొందరమాటలు. ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము. 16 బంధుదర్శనము, మానసోల్లాసము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం,
పూర్వాభాద్ర 1,2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. అదృష్టము పట్టేకాలము లాభము ఇనుమడించియుంటుంది. కాని భేదము తప్పదు. 10 వరకు నిర్బంధ పరిస్థితి 11 నుంచి త్రిగుణీకృత లాభము. 12 వరకు పారిబాటులు 12నుంచి త్రిగుణీకృతభీతి 13 వరకు ముప్పిరిగొన్న భీతి 13నుంచి సంపద. 14, 15 తేదీలుమంచివి. శతభిషం - నూతన కార్యనిర్మాణము. 12 బంధుదర్శనము, అప్రియవార్తాశ్రవణము. 13 ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము. పూర్వాభాద్ర-స్వప్రజ్ఞా కార్యాలోచనము. 13 బంధుదర్శనము చంచలమనస్సు ఇష్టమిత్రగోష్ఠి నీచ కార్యప్రీతి.

మీనం:

పూర్వాభాద్ర 4వ పాదము,
ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. కాని వైనము, ధనవ్యయము, సంతాపము సంప్రాప్తమవుతవి. 10 వరకు అనారోగ్యము 11 నుంచి నిర్బంధ పరిస్థితి. 12 వరకు ఇనుమడించిన భీతి 12నుంచి క్లేశము- సుఖము 13 వరకు స్థానచలనము 13 నుంచి భీతి. 10, 11, 16 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-వంచకులైన మిత్రులవల్ల మోసము 13 బంధుదర్శనము సాధుజన సందర్శనము 14 ఇష్టమిత్రగోష్ఠి కళాసంభాషణ నేర్పరితనించిన లాభము. 10 ఇష్టమిత్రగోష్ఠి అలసట. 14 బంధుదర్శనము సంఘములో గౌరవము ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము.

మూడవ ప్రణాళిక-చేనేత పరిశ్రమ

శ్రీ ప్రగడ కోటయ్య

గ్రామ పరిశ్రమల అభివృద్ధికి అంతరాయం కానివిధంగా యంత్ర పరిశ్రమలను ఆదుపులో పెట్టాలన్న ప్రతిపాదనను ఇండియా ప్రభుత్వం అంగీకరించింది; కాని అనుసరిస్తున్న విధానం అందుకు భిన్నంగా ఉంది. ఈ కారణంగా చేనేత పరిశ్రమ బట్టల మిల్లుల తాకిడికి తట్టుకోలేక నలిగిపోతున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతానికి దేశావసరములకు, ఎగుమతులకు కలిపి 840 కోట్ల గజాల బట్ట కావలసి ఉంటుందని అందనావేసి, 198 కి మిల్లులు సాలుకు 535 కోట్ల గజాల బట్టను ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం చెప్పింది. కాని, 1957 చివరకే మిల్లులు సాలుకు 535 కోట్ల గజాలకు మించి బట్టను ఉత్పత్తిచేసి, విడుదల చేసినవి. ఆశించిన విధంగా తలసరి సాలు బట్టల వినియోగం 18న్నర గజాలకు పెరగకపోగా, 15 గజాలకు మించలేదు. అందువల్ల మిల్లు బట్టల అమ్మకం మందగించి, చేనేత బట్టల అమ్మకం పూర్తిగా పడిపోయింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆమలుపరచే అభివృద్ధి పనుల ఫలితంగా, ప్రజల ఆదాయం అభివృద్ధిజెంది, తలసరి సాలుబట్టల వినియోగం పెరుగుతుందని ఇండియా ప్రభుత్వం ఊహించింది. పెట్టుబడి దారుల లాభాలు పెరిగి ఉండవచ్చును. ప్రభుత్వోద్యోగుల జీతాలలో కొంత పెంపుదల కనిపించవచ్చును. కాని, సాధారణ ప్రజల ఆదాయం అంతగా అభివృద్ధిజెందలేదు. కొందరి ఆదాయంలో కొంత అభివృద్ధి వున్నప్పటికి, అది ఆహార ధాన్యాల, తదితర జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగాలేదు. ఈ కారణంగా తలసరి సాలుబట్టల వినియోగం ప్రభుత్వం ఊహించినటుల 18న్నర గజాలకు యింతలో పెరుగుతుందన్న ఆశకు తావులేదు. ఈపరిస్థితులలో ప్రభుత్వం ఆదుకోకపోతే మిల్లులు మూతపడి, వేలకొలది కార్మికులు నిరుద్యోగులు కాగల ప్రమాదం వుందని భయపెట్టి, విశేషంగా లాభాలు గడించటానికి వీలైన సదుపాయాలను మిల్లుల యజమానులు పొందగలిగారు.

మిల్లు బట్టలపై రాష్ట్రాలలో విధించబడుచున్న అమ్మకపు పన్ను రద్దు చేయబడింది. అందుకుతగిన ఎక్సయిజు డ్యూటీని విధించకపోగా, 1958 లో మూడుసార్లు మిల్లు బట్టలపైగల ఎక్సయిజు డ్యూటీని తగ్గించారు. విదేశాలకెగుమతి చేయబడిన బట్టలపై సుదరాయిచ్చారు. కాగా మిగిలిపోయిన బట్టలను దేశంలో అమ్ముకోవటానికి అనుమతియిచ్చారు. ఈ అన్ని కారణాల వల్ల చేనేత బట్టల అమ్మకంలో పెద్ద మాంద్యం యేర్పడి, లక్షలాది చేనేత పారిశ్రామికులు పూర్తి పనిలేకుండగా పోయింది. ఇంతలో మహసూలువచ్చి, చేనేత బట్టలు కడలడం ప్రారంభమయ్యేసరికి, కారణం లేకుండా నూళ్ళ వరలు పెరుగుతూ వచ్చాయి. ఆ విధంగా చేనేత బట్టలకేర్పడిన గిరాకీవలన కలుగగల ప్రయోజనాన్ని తిరిగి నూలుమిల్లులు హరించగలిగినాయి తప్ప, చేనేత పారిశ్రామికులకు ప్రయోజనం కలుగలేదు. కావున తృతీయ పంచవర్ష ప్రణాళికను రచించటములో చేనేత పరిశ్రమ బట్టలమిల్లుల తాకిడికి తట్టుకొని నిలబడగలిగిన విధంగా అభివృద్ధి కార్యక్రమమును రూపొందించాలి. అందుకు కావలసిన కొన్ని ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు పెట్టుచున్నాను.

1. దేశావసరములకు మిల్లు బట్టల ఉత్పత్తిని 400 కోట్ల గజాలకు మితపరచి, చేనేత పరిశ్రమకు చీరలు, ధోవతుల ఉత్పత్తిని ప్రత్యేకించాలి.

2. నూలు మిల్లులను జాతీయం చేయడంతోపాటు, సహకార పద్ధతిపై యేర్పడిన మిల్లులు లాభసాటిగా పని చేసి, చేనేతకు కావలసిన నూలును చౌకగా అందించుటకుగాను, ప్రతి కొనుగోలు పన్ను రద్దుచేయాలి. భవనాల తరుగుదల, యంత్రాల అరుగుదల సొమ్మును ముదరాగా ఇవ్వాలి. వడ్డీలేని పెట్టుబడి ధనాన్ని సమకూర్చాలి. ఆదాయం పన్ను విధించరాదు.

3. చేనేత పరిశ్రమకు వలయు రంగులు, రసాయనముల ఉత్పత్తికి సహకార పద్ధతిపై ఫ్యాక్టరీలను స్థాపించాలి.

4 చేనేత పరిశ్రమకు చాలినంత పెట్టుబడిని తక్కువ వడ్డీతో సమకూర్చుటకు రాష్ట్ర స్థాయిలో ఒక కేంద్ర సహకార బ్యాంకును నెలకొల్పాలి.

5. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వావసరములకు చేనేత బట్టలను కొనాలి.

6. పవరు, ఆటోమాటిక్ మగ్గాలను ప్రవేశపెట్టరాదు. (7) ప్రతి యూనిటీలోను చేనేత తదితర కుటీర పరిశ్రమలకు ఒక డిగ్రీకోర్సును ప్రవేశపెట్టాలి. (8) చేనేత పరిశోధనాలయములను ప్రతి రాష్ట్రములోను నెలకొల్పాలి.

ఈ కనీస సౌకర్యములను చేనేత పరిశ్రమకు కలిగించినయెడల యిప్పటికే చేనేతపై ఆధారపడిఉన్న 2 కోట్ల ప్రజలకు తోడుగా మరికొన్ని కోట్ల ప్రజలు చేనేత పరిశ్రమను ఆధారంచేసి కొని బ్రతికటానికి అవకాశం యేర్పడి, దేశంలో వెర్రితలలు వేస్తున్న నిరుద్యోగ సమస్య దానంతటనే పరిష్కారం కాగలదు.

పారిశ్రామిక సంబంధాల అభివృద్ధి

గతయేడాది సాగిన కృషి వివరాల నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

1959 లో దేశంలో పని నిలుపుదల ద్వారా నష్టమైన మనిషి రోజుల సంఖ్య బాగా తగ్గింది. 1958 లో 78 లక్షల మనిషి రోజులు నష్టంకాగా, 1959 లో సుమారు 56 లక్షల మనిషి రోజులు మాత్రమే నష్టమైనాయి.

కార్మిక ఉద్యోగకల్పన మంత్రిత్వశాఖ వార్షిక నివేదికలో యీ విషయం వెల్లడించబడింది. త్రైపాక్షిక కృషిఫలితంగా రూపొందించబడిన క్రమశిక్షణ నిబంధనావళి స్వచ్ఛంద ప్రాతిపదికపై పారిశ్రామిక ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ప్రతిఫలిస్తుందనీ, యజమానులు కార్మికుల సహకారంతో పారిశ్రామిక శాంతిని సంరక్షించడానికి ఇది తోడ్పడుతోందనీ నివేదికలో పేర్కొ

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఏప్రిల్ 11 సోమవారం

ఉ: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా. 7-15 మీరా ఉదయవర్ 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం. వా. 8-15 హిం.వా. 8-30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 ఎస్. సంకలం 1-30 మీరా ఉదయవర్ 1-50 తె.వా. 2-00 హైదరాబాద్ వి వలె 2-10 ఉ. హ. 2-20 హైదరాబాద్ వి వలె 2-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 హిందీలో కరంబ కార్యక్రమము 7-00 తె-వా, 7-15 రైల్వే సప్తాహం, ప్రసంగం (ఉర్దూ) 7-25 శాంతారంజన్: ఘజల్ 7-30 విశ్వ విద్యాలయాలకు చరిత్ర చరమాంకాలు: శిల్ప నిర్మాణాలలో ప్రసంగము 7-45 (శ్రీ) పాద పినాక పాణి 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 నాట్యకళా ప్రపూర్ణుడు, రూపకము (విజయవాడనుండిరికే), 10-00 విజయవాడవలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 ఎస్. సంకలం 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె. 6-15 గ్రామ స్థుల కార్యక్రమం, జానపద గేయం, ఉపనిషత్కథ, విశాస, వీచికలు, గృహ వైద్యము: అల్లము, ప్రయోజనములు, ప్రసంగము, విజ్ఞాన తరంగాలు, ప్రశ్న వేదిక, ఫిల్మ్‌గీతం, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామ స్థుల కార్యక్రమము. విశేషాలేమిటి? చేయంగల విన్నపాలు 7-30 హైదరాబాద్ ఎ వలె 9-15 "రాఘవుని జ్ఞాపకంచేసుకొని" ప్రసంగము 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభోదయం, ప్రసార విశేషాలు, 6-35 వాద్య సంగీతం 6-40 భక్తి రంజని, (హైద్రాబాద్ నుండి రికే) 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె 7-45 సంగీతశిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం, విశేషాలేమిటి? కార్మికునితో పరిచయము, ఫిల్మ్‌సంగీతం (రి), 1-00 జి. రామమూర్తి శాస్త్రి 1-30 సుగమ్ సంగీత్ (రి), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, జానపద గేయము, ఉపనిషత్కథ, విశాస వీచికలు, గృహ వైద్యము: అల్లము, ప్రయోజనములు ప్రసంగము, విజ్ఞాన తరంగాలు, ప్రశ్న వేదిక, ఫిల్మ్‌గీతం (రి), ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం, విశేషాలేమిటి? చేయంగల విన్నపాలు, 7-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుండి రికే) 7-45 హైదరాబాద్ వలె 9-00 ఆం.వా, 9-15 ఆంగ్ల ప్రసంగం 9-30 నాట్యకళా ప్రపూర్ణుడు, కీ. శే బళ్ళారి రాఘవ జీవిత విశేషములను చిత్రించు రూపకము, ఇందు పాల్గొనువారు: పి. సంబంధ ముదలియార్ పి. వి. రాజమన్నార్, కొమ్మూరి పద్మావతీ దేవి 10-00 భక్తిరంజని: రామదాసుకీర్తనలు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సే డే చూడండి!

సుజనా పిక్చర్సు

సతీ తులసి

నూర్ మహల్

(ఆనంద్ థేటర్)

ఆటలు: 8-00, 11-15, 2-30 సం॥

(Nima)

ధరలు అదుపులోపెట్టే బాధ్యత కేంద్రానిదే

రాష్ట్రం కొన్ని సూచనలు పంపిందని శ్రీ రామచంద్రారెడ్డి వివరణ

విజయవాడ, ఏప్రిల్ 9

"దేశం మొత్తంమీద ధరలను అదుపులో పెట్టే విషయం కేంద్ర ప్రభుత్వానిదే. ఇందుకు కొరకు కొన్ని సలహాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపింది" అని వ్యవసాయ మంత్రి (శ్రీ) మూకల రామచంద్రారెడ్డి పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

రాష్ట్రంలో దొంగ రవాణాను అరికట్టగలందులకు దొంతాయి. ఒరిస్సా సరిహద్దులలో చెక్‌పోస్టులను ఇప్పటికే పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లను లేదా మోటారు శకటాలను ఒక ప్రత్యేక డెప్యూటి కలక్టర్లను ఏర్పాటు చేశామని కూడా మంత్రి విలేకర్లతో చెప్పారు. దీని ద్వారా రైళ్ళ ద్వారాను, లారీల ద్వారాను వియ్యం దొంగతనంగా రవాణా చెయ్యడం చాలావరకు తగ్గిందన్నారు.

(శ్రీ) రామచంద్రారెడ్డి ఇక్కడ జరిగిన రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్ష కార్యవర్గుల సమావేశంలో ఉపన్యసించారు. ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి (శ్రీ) పెమ్మరాజు వెంకట్రావు అధ్యక్షత వహించారు మంత్రికి రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి (శ్రీ) మల్లాది సూర్యనారాయణ శాస్త్రి స్వాగతం చెప్పారు గుంటూరు కృష్ణాజిల్లాలలో కమ్యూనిస్టులు కాంగ్రెసు కార్మికులపై జరిపే దాడులను అరికట్టాలన్నారు. అధ్యక్షుడు (శ్రీ) వేదుల జగన్నాథరావు కార్మికులకు ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం చేకూర్చాలన్నారు.

మంత్రి తన సమాధానంలో కార్మిక శ్రేయస్సుకై తను కృషిచేయగలనని హామీ ఇచ్చారు. ఆంధ్ర తెలంగాణా కార్మిక సంస్థలు ఏకం కావాలన్నారు. పారిశ్రామిక పట్టణాలలో చౌకగా ఆహార ధాన్యాలు అమ్మేటట్లు డిపోలు పెట్టగలమన్నారు.

(శ్రీ) వెంకట్రావు తన ప్రసంగంలో కార్మికులు శాంతియుతంగా తమ హక్కులు సాధించుకోవాలన్నారు. (శ్రీ) రామచంద్రారెడ్డి యిరమలకుంటరు, గాయకపాడు మొదలగు పట్టణాలలో ప్రసంగించి వైతుల ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ఆయనవెంట స్థానిక శాసన సభ్యుడు (శ్రీ) మరుపిళ్ళ విట్టి, జిల్లా నాయకుడు (శ్రీ) కాశాని వెంకటరత్నం, పట్టణ కాంగ్రెసు కార్యదర్శి (శ్రీ) సుమ్మా నేని వెంకట్రామయ్య ప్రభృతులు వున్నారు.

జగ్గయ్య పేటలో రెగ్యులర్ వేరుశనగ మార్కెట్

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి (శ్రీ) మూకల రామచంద్రారెడ్డి కృష్ణా మార్కెట్టు కమిటీవారి రెగ్యులర్ మార్కెట్ యార్డును ఇక్కడ ప్రారంభించారు.

మంత్రికి కమిటీ అధ్యక్షులు (శ్రీ) బండి తిరుపతయ్య స్వాగతం చెప్పారు. కమిటీ కార్యదర్శి (శ్రీ) షేక్ హుస్సేన్ మార్కెట్ కమిటీ యొక్క రిపోర్టు చదివారు. మంత్రి ఉపన్యసిస్తూ ఆంధ్ర తెలంగాణాలలోని మార్కెటు కమిటీల చట్టం సమన్వయం కావాలన్నారు. ఇది త్వరలో జరుగుతుందని హామీ ఇచ్చారు. మార్కెటు కమిటీ కోరిన 25 వేల రూపాయల సబ్సిడీని గురించి పరిశీలించగలనన్నారు. ఆయన మార్కెట్ యార్డులో గోదాముల నిర్మాణానికి త్వరలో ప్రయత్నించగల నన్నారు. మార్కెటు కమిటీవారు వర్తకులకు విశ్రాంతి గదులు, పశువులకు షెడ్డులు నిర్మించడానికి ప్రభుత్వాన్ని ధన సహాయం కోరారు.

ప్రారంభోత్సవానికి (శ్రీ) పెమ్మరాజు వెంకట్రావు అధ్యక్షత వహించారు. మంత్రికి స్థానిక వాణిజ్య మండలి, పంచాయితీ బోర్డు, తాలూకా, మండలి కాంగ్రెసు కమిటీలు వినతి పత్రాలుసమర్పించినాయి. (స్వ.వి.)

జగత్ప్రఖ్యాతినందిన

శతమూలికాదివేహ్యము

లోహభ్రకసిందూరము 40 రోజులకు, రు/20-

మేహపొడ, సుఖవ్యాధులచే కలుగు బగ్గె మచ్చలు మాన్పి రక్తము శుభ్రపరచి, బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలబుతుబాధలు, సెప్టి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.

శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును

శ్రీ భుజంగరాయ వైద్య శాల

తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్రదేశమున ముఖ్యపట్టణములలో మా బ్రాంచీలుకలవు. కేటలాగు, సలహా ఉచితము.

స్వీపర్లు, భంగీలకు రు.30 కరవుభృతి

7 వేలమందికి లాభించేట్లు ప్రభుత్వ నిర్ణయం: అదనంగా ఐదారు లక్షల ఖర్చు

హైద్రాబాద్, ఏప్రిల్ 9

రాష్ట్రమంతటా మున్సిపల్ స్వీపర్లు భంగీలకు ఇతర ఉద్యోగులకిచ్చే కరవుభృతి ఇతర అలవెన్సులు 1960 ఏప్రిల్ 1 నుండి అమలుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని వల్ల ఐదారు లక్షలు అదనంగా ఖర్చు కాగలదు. దాదాపు 7 వేల మంది పైబడిన స్వీపర్లు, భంగీలు యీ నిర్ణయంవల్ల లాభం పొందుతారు.

నేడీ విషయాన్ని రాష్ట్రార్థికమంత్రి (శ్రీ) కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. ఇంతవరకూ కంటిన్‌జెన్సీ ఉద్యోగులుగా ఉన్న స్వీపర్లు, భంగీలు అందరూ రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణింపబడుతారు. పేకమిటీ సూచించిన రు 30 కరవు భృతి వీరందరికీ ఇవ్వబడుతుంది. ఇప్పుడు పలు చోట్ల పలురకాల యీ ఫోర్సు మొత్తంకన్న తక్కువ మొత్తం కరవు భృతిగా ఇవ్వబడుతున్నది.

విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఏటూరు, కాకినాడ, వరంగల్లుల్లోని స్వీపర్లు, భంగీలకు రు. 4 చొప్పున కాంపెన్సేటరీ అలవెన్సు కూడా లభిస్తుంది. జంటనగరాలకు కూడా ఇది వర్తిస్తున్నది. ఈ నిర్ణయం ద్వారా ప్రతి కార్మికునికీ వేతనం ఐదారు రూపాయలు అధికం కాగలదని మంత్రి (శ్రీ) బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

సి. టి. ఓల వేతనాలు

రాష్ట్రంలో డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు, అసిస్టెంటు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ల వేతనాలను హెచ్చించి తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్ల వేతనాలతో సమానం చేయడానికికూడా ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు అర్థిక మంత్రి (శ్రీ) బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

సవరింపబడిన ప్రకారం డిప్యూటీ సి. టి. ఓల వేతనం రు. 200-400, ఎ.సి.టి. ఓల వేతనం రు. 150-250 ఉంటుంది.

ఈ నిర్ణయంవల్ల ప్రభుత్వానికి అదనంగా లక్ష రూపాయలు వ్యయం ఉంటుందని మంత్రి అన్నారు. ఏప్రిల్ 1 నుండే అమలుజరిగే యీ నిర్ణయం వల్ల లాభం పొందే ఉద్యోగులు 180 మంది ఉన్నట్లు ఆయన చెప్పారు.

భూకంపాలకు తట్టుకునే ఇళ్ళు

మాస్కో, ఏప్రిల్ 9

ఈపడాది, కిర్గీజియా రాజధాని ఫ్రుంజీలో భూకంపాలకు తట్టుకోగల మూడంతస్థుల రీన్‌ఫోర్స్‌డ్ కాంక్రీటు భవన మొకటి నిర్మించబడుతున్నది. తరచు భూకంపాలు సంభవించే ప్రాంతాలలో గృహనిర్మాణానికి ఒక ప్రామాణికమైన డిజైనును సోవియటునిర్మాణ వాస్తు శిల్పపరిషత్తుకు చెందిన ప్రాయోగిక డిజైనింగు సంస్థవారు తయారు చేశారు.

ఒక్కొక్కటి 12 టన్నుల బరువుండే నాలుగు గోడలబ్లాకులతో యీ ఇల్లు ఎసెంబిల్ చేయబడుతుంది.

ఈ గృహ నిర్మాణానికి మొత్తం 28 రోజులకంటె ఎక్కువ పట్టదు (-టాస్)

ఉత్తర సరిహద్దురక్షణకై ప్రత్యేక కమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

లడాక్ నుండి నేఫా వరకుగల సరిహద్దు రక్షణకై ప్రత్యేక కమాండ్‌ను ఏర్పరచవలసినదిగా నేడు లోకసభలో ఒక కాంగ్రెస్ సభ్యుడు సూచించాడు.

రక్షణ మంత్రాంగ డిమాండ్లపై నేడు సభ చర్చను పూర్తిచేయలేదు.

వాణిజ్య వ్యాపారాలు

మెర్స్ కల్వసూర్యనారాయణ మర్చంటైల్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్ - హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఏప్రిల్ 9

(పల్లీ ఒక్కంటికి 120 రేట్లు)

దొడ్డు [illegible]	55-0-0	60-[illegible]-0
సంబర [illegible]	60-0-0	62-0-0
సాంబ [illegible]		
కొత్తసాంబర్లు	63-0-0	73-0-0
మాకులు	39-0-0	43-0-0
వరంగల్ సాం. పా.	88-0-0	90-0-0
కందులుపెద్దవి కొ.	52-0-0	54 8-0
కందులుచిన్నవికొ.	45-0-0	48 8-0
మినుములు	51-0-0	53-8-0
సెనగలు	41 0-0	41-8-0
తెల్లం	55-0-0	64-0-0
పెసళ్ళు కొ.	48-0-0	52-0-0
తెల్లతొన్నలు	45-0-0	46-12-0
పచ్చతొన్నలు	39-0-0	43-0-0
మిరపకాయలు	180-0-0	265-0-0
పసుపు	97-0-0	99-0-0
ఉల్లిగడ్డ కొ.	10-0-0	12-0-0
చింతపండు కొ.	65-0-0	90-0-0
నల్లవులువలు	86-8-0	87-0-0
తెల్లనువ్వులు	95-0-0	110-0-0
నజ్జలు	41-0-0	48-0-0
పెద్ద కందిపప్పు	74-0-0	76-0-0
చిన్న కందిపప్పు	62-0-0	65-0-0
సెనగపప్పు	49-8-0	50-8-0
పెసరపప్పు	68-0-0	70-0-0
మినుపపప్పు	70-0-0	71-0-0
ఆముదాలు	72-8-0	72-10-0
లంకపిండి	45-0-0	46-0-0
ఇలాతికాయ చి.	73-0-0	74-8-0
యెర్రి నువ్వులు	97-0-0	99-0-0
యెర్రి తొలబర్లు	50-0-0	54-0-0

వరంగల్ సిటీ మున్సిపాలిటీ కార్యాలయం

నం. 4114 తేది 7-4-1960

టెండరు నోటీసు

పని పేరు:- మున్సిపల్ ప్రాంతములో టింక్ ప్లేట్‌తో (సైజు 6 × 1½") యింటి నెంబరు. పని పూర్తి చేయుటకు గడువు.

(1) ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సిటీ మున్సిపాలిటీ వరంగల్ లేక వారిచే అంగీకారమివ్వబడిన ఏ ఆఫీసరుకైన 25-4-1960 సా: 3-00 గం. వరకు అందునట్లు సీలు టెండర్లు కోరుచున్నారు.

(2) నిర్ణీత టెండరు ఫారములు వరంగల్ మున్సిపల్ ఇంజనీర్స్ కార్యాలయములో ఖరీదుకు లభించును. టెండర్లు సీలు కవర్లలో వుంచి పైన "టింక్ ప్లేట్‌తో ఇంటి నెంబరుకు టెండర్లు" అని వ్రాసి పంపవలెను.

(3) నెంబరు ప్లేట్ల యొక్క వివరములను టెండరు పంపే తేదీకి ముందుగా కార్యాలయములో పనిచేయు వేళలయందు చూడవచ్చును.

(4) కార్యాలయముచే యివ్వబడిన జాబితా ప్రకారము మరియు బిల్ కలెక్టర్ల సహాయము లేక విషయము ననుసరించి టాక్స్ ఇన్‌స్పెక్టర్లు లేక శానిటరీ ఇన్‌స్పెక్టర్ల సహాయముతో సప్లయిచేసిన ప్లేట్లను కంట్రాక్టర్లు మున్సిపల్ ప్రాంతములో గల యిండ్లకు బిగించవలెను.

(5) టెండరు మంజూరికి తగియున్నదని కనుగొనుటకు కార్యాలయము అధికారము కలిగి యున్నది.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

సిటీ మున్సిపాలిటీ, వరంగల్.

టెండరు నోటీసు

1960-61 సంవత్సరములో ప్రభుత్వ కోళ్ళ ఫారము, సరూరునగరు, హైద్రాబాదునకు ఆహార పదార్థములు సప్లయి చేయుటకు సీలు టెండర్లు 25-4-60 సాయంకాలము 3-30 గంటల వరకు తీసుకొనబడును. ఆ సాయంత్రము 4-00 గంటలకు టెండర్లు తెరువబడును.

టెండరు ఫారము ఈ దిగువ తెలియజేసిన ఆఫీసునుండి రు. 5-10 స. పైసలకు దొరుకును.

సూపరింటెండెంటు,

గవర్నమెంటు కోళ్ళ ఫారము

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ ప్రకటన

పబ్లిక్ వర్క్స్ శాఖలో నమోదుకాబడిన కంట్రాక్టర్ల వద్దనుండి మరియు సుప్రసిద్ధ సంస్థలనుండి సీలువేయబడిన టెండర్లు ఈ క్రింద నుదహరింపబడిన పనులకు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరము	కంట్రాక్టు మొత్తం ఉజ్జాయింపు	కంట్రాక్టు పద్ధతి	ప్రథమ ధరావతు సొమ్ము	టెండరు పత్రముల ధర	పని పూర్తి చేయు కాలము
(1)	హైద్రాబాదునగరములో హైకోర్టు భవనములోకలహాలులో చేంబరుతో ఏర్ కండిషన్ మరియు తదితర సంబంధించిన పనులను నిర్వించుటకు.	రూ. 1,25,000/-	కె 2 పీసువర్కు	రూ. 3125/-	రూ. న.పై. 11-34	రెండు నెలలు

గమనిక:-

(1) టెండర్లు తేది 4-5-1960 సాయంకాలము 3-30 గంటలవరకు తీసుకొనబడును.
(2) టెండర్లను ది 4-5-1960 సాయంకాలం 4-00 గంటలకు ఈ దిగువ సంతకంచేసిన అధికారిచే విప్పబడును.
(3) టెండరు పత్రములు, షెడ్యూలురేట్లు స్పెసిఫికేషనులతో సహా కార్యాలయము పనిచేయు సమయములందు తేది. 22-4-1960 నుంచి 30-4-1960 వరకు పై పేర్కొన్న ధరను చెల్లించినచో అమ్మబడును.
(4) ఒప్పందము పత్రముపై సంతకముచేసిన తేదినుండి పనిని రెండు నెలలలోగా పూర్తిచేయవలెను.
(5) ఆదాయపు పన్ను పూర్తిగా కట్టినట్లు పత్రము అందజేయగల కంట్రాక్టర్లకే పై పనికి టెండర్లను పంపగల అర్హతకలదు.
(6) పై పనిని ఎం. డి. ఎస్. ఎస్. పద్ధతిని అనుసరించి నిర్వహించవలెను.

(సం.) టి. వీర్నాధరాయి,

సూపరింటెండింగు యింజనీరు పి. డబ్ల్యు. డి.

హెడ్‌క్వార్టర్సు సర్కిల్, రెడ్‌హిల్స్, హైద్రాబాదు.

అభ్యుదయానికై ఆయత్త పరచబడినవి



స్వతంత్ర దేశంగా లేబ్రాయంలో ఉన్నా, తన సామర్థ్యంలో విశ్వాసం కలిగి ఉన్న భారత దేశంలో ఈ నాడు సర్వత్రా సాటిలేని బ్రహ్మాండమైన కార్యకలాపాలు కాన వస్తున్నాయి.

త్వరిత గతిని నెలకొనుతున్న కొత్త ఉక్కు-

యంత్రాగారాలతో, కర్మాగారాలతో, ఆన కట్టలతో, వంతెనలతో, ఇండ్లతో, ఆనుపత్రులతో,

పెంపొందిన వ్యావసాయి కోత్పత్తితో—ఇప్పటి వలె ఇంత పెద్ద ఎత్తున ఇంతకు ముందెన్నడూ

భారత దేశం అభివృద్ధి కార్య క్రమాన్ని సాగించ లేదు. దీని వల్ల, అపూర్వ ప్రమాణంలో రవాణా

సౌకర్యాలు అవసర మయ్యాయి. ఈ సవాలును ఎదుర్కొనడానికి రైల్వేలు అవిరళమైన తమ స్వంత

అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాయి.

సువిశాల ప్రాంతాలకు మనుషులను, సరకులను చేరవేస్తూ, అనుక్షణం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ యొక్క

అవసరాలను తీర్చుతూ—ఈ మహత్తర జాతీయ కృషిలో తమ పాత్రను గురించి భారత రైల్వేలు గర్విస్తున్నాయి.

107 సువిశాల జాతీయ ప్రణాళిక

భారత రైల్వేలు

మానవ సేవ చేస్తున్నాయి, దేశ నిర్మాణం సాగిస్తున్నాయి

NATIONAL—R 140 TEL.

నాణ్యత! తాజా! పరిమళము



హిమాలయ
మలయమారుతముచే
మంచి పరిమళము
చేకూర్చును.

JS—3/60 జయశ్రీ టీ గార్డెన్స్ లిమిటెడ్ కలకత్తా.

---

26 వ సంయుక్త వారము
శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతి నివాసం

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య

రీగల్ ప్రేమ్ సుందర్ పూర్ణా

హైద్రాబాదు. నల్గొండ. ఖమ్మం. విశాఖపట్నం

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30. (Nima)

---

3 వ సంయుక్త వారం:

ప్రేమికులకు అగ్నిపరీక్షవంటి ఆదర్శవంతమైన చిత్రము.

మహబూబ్ ప్రొడక్షన్స్ వారి:

ఆన్

(హిందీ) టెక్నికల్‌లో (నూతన పిక్చరు)

★ ★

తా॥ దిలీప్‌కుమార్, వాదిరా, నిమ్మి, ప్రేమ్‌నాథ్, మురాద్, ముక్రి.

సంగీతం: నౌషాద్.

క్రిష్ణా అజంతా

హైద్రాబాదు. సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

కృష్ణా లో ప్రతిరోజు మ్యాట్నీ కలదు.

[Nima] —మూవీస్ (ప్రై) లిమిటెడ్ విడుదల.

ఇంపైన 7 వ వారం!

రామా పిక్చర్స్ వారి

నిత్యకళ్యాణం పచ్చతోరణం

తా॥ కృష్ణకుమారి, చలం, గుమ్మడి, కె. వి. ఎస్. శర్మ, రమణారెడ్డి.

రహత్ మహల్

ముషీరాబాదు.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మరియు

మార్కండేయ - వరంగల్.

— ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

(Nima)

నేడే చూడండి!

తా॥ కృష్ణకుమారి, బాలయ్య, రమణారెడ్డి, సూర్యకాంత, అదోనిలక్ష్మి, మిక్కిలినేని, మీనాకుమారి, హరనాథ్.

రాజేశ్వర్

సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00 9-30 గం॥

రేపటినుండి:

లక్ష్మి-మిర్యాలగూడ.

ఉదయశ్రీ విడుదల.

(Nima)

నేటి రాత్రి నేటి రాత్రి

వేలాది ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్న అసమాన చిత్రరాజము.

'కాళిదాసు' జీవితగాథ వెండితెరకొక కానుక

తారలు: నాగేశ్వరరావు, (శ్రీ)రంజని, రాజసులోచన, రేలంగి, ఎస్. వి. రంగారావు, లింగమూర్తి, కుమారకుమారి.

దీపక్ ప్యారడైజ్ రామా

హైదరాబాదు సికింద్రాబాదు. వరంగల్.

ఆటలు: 2-00, 5-45, 9 30 గం॥

(Nima) —నవయుగ రిలీజ్.

Ebited Printed and Publised by N.NarothamReddyM. A. forthe Golkouda Publications Ltp at theGolkonda PrintingPress Hyderabad [A.P]

సికింద్రాబాదు ఉపఎన్నికలో
స్వతంత్రపార్టీ అభ్యర్థి
ఉపసంహరణ

సికింద్రాబాదు, ఏప్రిల్ 9

సికింద్రాబాదు అసెంబ్లీ నియోజకవర్గములో జనరల్ స్థానమునకు 17వతేదీ ఆదివారమునాడు జరుగనున్న ఉపఎన్నికలలో స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ పాక సూర్యచంద్రరావు, ఉపసంహరించుకొన్నారు. ప్రాంతీయ పరిస్థితులను గుర్తించి కాంగ్రెసు సంస్థాగత సమస్యమునకు భంగము కలుగకుండా చూచుటకు ఈ ఉపసంహరణ జరిగినట్లాయన ప్రకటించారు.

వినోదపుపన్ను మినహాయింపు

హైద్రాబాద్, ఏప్రిల్ 9

సంగీతం, నాట్యం, నాటక ప్రదర్శనల విషయంలో 1959 మార్చి 14 వ తేదీలో రెవిన్యూశాఖనుండి వెలువడిన జి. ఓ. యం యస్. నెంబరు 519 లోని 5 వ పేరాలో సూచించిన వినోదపుపన్ను మినహాయింపును 1-4-1960 తేదీనుండి మరో సంవత్సరంపాటుపొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

నగరవార్తలు

మార్కెట్టు సంఘ నిబంధనావళి

మార్కెట్టు సంఘ ఆమోదించబడిన హైదరాబాదు మార్కెట్టు సంఘం నిబంధనావళి 1960 ఏప్రిల్ 15 వ తేదీనుండి అమల్లోనికి రాగలదు. హైద్రాబాదు, సికింద్రాబాదు జంటనగరాలమునిసిపల్ వార్డులలోనూ, చంద్రాయన్‌గుట్ట గ్రామంసర్వే నెం. 296 లోనువ్యవసాయ పదార్థాల వ్యాపారం చేస్తున్న అందరు వర్తకులు ఈనిబంధనావళి అచ్చు ప్రతులను హైద్రాబాదు మార్కెటుసంఘం కార్యాలయంనుండి రూ. 1-25 న. పైసలు చెల్లించి పొందవచ్చును

శ్రీమతి మాసుమా బేగం మంత్రిపదవి స్వీకరించగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహాబోర్డు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చినందువల్ల, ఆఖాళీలో కుమారి జె. జమునాబాయిని ప్రభుత్వం నియమించింది. ఈమె 31-8-62 వరకు ఇతర సభ్యులతోపాటు యీ పదవిలో వుంటుంది.

గద్వాలలో హైస్కూల్ ఫైనల్ పరీక్షలు

(మా. ని)

గద్వాల, ఏప్రిల్ 9

మహబూబ్‌నగరం జిల్లాలోని ఆత్మకూరు, ఆలంపూర్, గద్వాల ఈ మూడు తోటులలోని పున్నత పాఠశాలల హైస్కూల్ ఫైనల్ పరీక్షా కేంద్రం గద్వాల నిర్ణయింప బడినందుతో గత మార్చి 31 వ తేదినుండి ఆరంభమైన హైస్కూల్ ఫైనల్ పరీక్షలకు పైతాలూకాల విద్యార్థులందరూ రావడం కారణంగా గద్వాల నగరమంతా విద్యార్థిమయమై పోయినది.

ఈ సంవత్సరం గద్వాల కేంద్రంలో మొత్తంబాలురూ, బాలికలూ 268 మంది పరీక్షల్లో పాల్గొన్నారు. ఆత్మకూరు హైస్కూలునుండి 26 గురు విద్యార్థులూ ఆలంపురం హైస్కూలునుండి 44 గురు విద్యార్థులూ ఒక విద్యార్థినీ పరీక్షలకు కూర్చున్నారు. గద్వాల హైస్కూలు ర్థునుండి మొత్తం 98 గురుఅభ్యర్థులు పరీక్షలకు కూర్చున్నారు. ఇందులో అయిదుగురు బాలికలు ప్రైవేటుగా 98 గురు అభ్యర్థులు పరీక్షలిస్తున్నారు. ఇందులో ఉపాధ్యాయులూ పుపాధ్యాయినులూ యెక్కువగా వున్నారు. ప్రైవేటు అభ్యర్థులలో యెక్కువగా ఆలంపురం తాలూకా గ్రామాల టీచర్లున్నారు.

కొందరు గద్వాలేతర విద్యార్థులను విచారించగా పరీక్షా నిర్వాహకులు చక్కగానే ప్రవర్తిస్తున్నారంటూ, "యితర ప్రాంతాలలో మాదిరి వాతలు పెట్టుకోడానికి మేము నక్కలము కాము- మా స్వాతంత్ర్య భావుకతను ప్రకటించడానికి రాలేదు ఇక్కడికిపరీక్షలకుమాత్రమే" అన్నారు

స్థానిక హోటళ్ళవారుకూడ యీ నూతన విద్యార్థుల భోజనాదికాలకు ఉదారంగా కన్సెషన్‌లు యిచ్చి సహకరించినారు.

నేడు 3-15 నుండి విడుదల.

పారిజాతా పిక్చర్స్.

"ఫిర్ సుభాహోగి"

తా: రాజ్‌కపూర్, మాలాసిన్హా, ముబారక్, జగ్‌దీప్, నేతి, రెహమాన్.

సుభాష్ - ముషీరాబాదు.

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

త్వరలో విడుదల.

పరలక్ష్మీ పిక్చర్సు

ధర్మమేజయం

(తెలుగు)

తా: జమున, జగ్గయ్య, రేలంగి, గుమ్మడి, గిరిజ, కన్నాంబ, రమణారెడ్డి.

దర్శకత్వం: కె. బి. నాగభూషణం.

సాగర్ & రాజేశ్వర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

ఈస్టు ఇండియా విడుదల.

(Trupix)

నిరీక్షించండి

మహోజ్వల పౌరాణిక చిత్రము.

పద్మశ్రీ ఫిలిమ్సు:

జగన్నాటకం

(తెలుగు)

తా: కృష్ణకుమారి, గిరిజ, సూర్యకళ, అమర్‌నాథ్, బాలకృష్ణ, ఆర్, నాగేశ్వరరావు, సి. ఎస్. ఆర్.

దర్శకత్వం: శోభనాద్రిరావు. సంగీతం; అశ్వద్ధామ. ఛాయాగ్రహణం: కొండారెడ్డి.

త్వరలో మీ అభిమాన థియేటర్లలో విడుదల కానున్నది.

(Nima) —శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

---

1 వ సంయుక్త వారము

వినోదములో నూతనత్వము గాంచిన ఉత్తమ చిత్రము.
గొప్ప సాహస కృత్యములు గల సాహసోపేత కథావస్తువు.

మోడరన్ థియేటర్స్ వారి

సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి

(తెలుగు)

తారాగణం:
గుమ్మడి, పంచాగ్నిరావు, రాజనాల, రమణారెడ్డి, హరనాథ్, పేకేటి, గిరిజ, దేవిక, వి. ఎస్. సరోజ, మీనాకుమారి, ఛాయ.

అశోక్ మనోహర్

హైద్రాబాదు సికింద్రాబాదు.

ఆటలు మరియు: 2-00, 6-00, 10-00 గం॥

లక్ష్మి - వరంగల్.

(Nima) —పూర్ణా రిలీజ్.

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్
డ్రైనేజ్ విడిజన్

టెండరు నోటీసు

ఈ దిగువ చూపబడిన పనులకు రిజిష్టర్డు కంట్రాక్టర్ల మండి 15-4-1960 సాయంత్రం 3-0 గం॥ వరకు అందునట్లు దరఖాస్తులు పంపవలెను. అట్టి వాటిని అదేరోజు సా॥ 4-0 గం॥ తెరువబడును.

31-3-1961 సంవత్సరాంతమువరకు సబ్ బ్రాంచి సీవర్స్‌యొక్క లేయింగ్ పనులన్నియు.

సబ్-బ్రాంచి సీవర్-జోనల్ వర్కు

జోన్ నెం.	1.	కలిగియున్న జిల్లా	నెంబర్లు	2,3+4	డిపాజిట్ పైకం	ఐ. జి. రు.	700-00
,,	2.	,,	,,	5+6	,,	,,	700-00
,,	3.	,,	,,	9.10+11	,,	,,	700-00
,,	4.	,,	,,	12+14	,,	,,	700-00
,,	5.	,,	,,	13+సుల్తాన్‌బజార్	,,	,,	700-00
,,	6.	,,	,,	15+16	,,	,,	700-00

31-3-1961 సంవత్సరాంతమువరకు హౌస్ కనెక్షన్స్ మరియు రోడ్ క్రాసింగుల పనులన్నియు.

హౌస్ కనెక్షన్స్ మరియు రోడ్ క్రాసింగులు

జోన్ నెం.	1.	కలిగియున్న జిల్లా	నెంబర్లు	2,3.4	డిపాజిట్ పైకం	ఐ. జి. రు.	500-00
,,	2.	,,	,,	5+6	,,	,,	500-00
,,	3.	,,	,,	9,10,11	,,	,,	500-00
,,	4.	,,	,,	12+14	,,	,,	500-00
,,	5.	,,	,,	13+సుల్తాన్‌బజార్	,,	,,	500-00
,,	6.	,,	,,	15+16	,,	,,	500-00

పూర్తి సమాచారమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డ్రైనేజ్ డివిజన్, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, లకిడీకాపూల్, సర్కిల్ నెం-4. హైద్రాబాద్ నుండి పొందవచ్చును.

(మహమ్మదు హుసేన్ ఖాన్)

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డ్రైనేజ్ డివిజన్, హైద్రాబాద్, మున్సిపల్ కార్పొరేషన్.

మహత్తర పౌరాణిక చిత్రము.

విజయా పిక్చర్స్

మహాలక్ష్మి మహిమ

(తెలుగు) (మత్స్యావతార్)

త దుపరి మార్పు:

రాయల్- హైద్రాబాదు, చిత్రా- సికింద్రాబాదు.

(Trupix) —శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

15-4-60 (శుక్ర) మ॥ 12-30
ప్యాలెస్‌లో ప్రారంభం

స్టార్‌ల్యాండ్ ప్రొడక్షన్స్

డాకా

తా॥ అశోక్‌కుమార్, నిరూప్‌రాయ్, ప్రాణ్, స్మృతివిశ్వాస్, మారుతి, జగదీప్.

దర్శకత్వం: నానాభాయ్ భట్ట్. సంగీతం: చిత్రగుప్త.

ఒకే థియేటర్:

ప్యాలెస్- హైద్రాబాదు. అజంతా- సికింద్రాబాదు.

శుక్ర, శని, ఆదివారములు, 4 ఆటలు: 12-30, 3-30, 6-30 మరియు 9-30.

శుక్ర, శని, ఆదివారములు, 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

(Trupix) —మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.